(Dwaraka) https://t.me/telugudailynews





ఆంధ్రజ్యోతి

సోమవారం 1 జనవరి 2018 | ఖమ్మం | 16

కొత్త ఏడాదిలో అభివృద్ధి పరుగు

- ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్, రోడ్ల పనులు వేగవంతం
- 'ఆంధ్రజ్యోతి'తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

సెంటర్‌స్ప్రెడ్‌లో











PADMAJA ADS - 8008288630

అమ్మను మించి దైవమున్నదా..

- 95 ఏళ్లపడిలో ఉన్న తల్లికి
- 134రకాల పుష్పాలతో పాద పూజ

తల్లాడ, డిసెంబరు 31: తల్లిదండ్రులను వృద్ధాప్య దశలో కనికరం లేకుండా వదిలేస్తున్న ప్రస్తుత తరుణంలో ఇందుకు భిన్నంగా తన మాతృమూర్తికి పాద పుష్పాభిషేక కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించాడో కుమారుడు. 95 ఏళ్ల వయస్సులో ఉన్న తల్లికి 134రకాల పుష్పాలతో పాదపుష్పాభిషేకం చేశాడు. ఈ అరుదైన కార్యక్రమానికి ఖమ్మం జిల్లాలోని తల్లాడ వేదిక అయింది. దారా సుబ్బమ్మకు కుమారుడు దారా విష్ణుమోహన్‌రావు పాదపుష్పాభిషేకం చేశారు. 134రకాల పుష్పాలను సేకరించి వాటితో తల్లి సుబ్బమ్మకు పాద పుష్పాభిషేకం నిర్వహించారు. వందలాదిగా తరలివచ్చిన బంధుమిత్రుల సమక్షంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పాదపూజ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ పోట్ల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



తల్లి సుబ్బమ్మకు పాదపుష్పాభిషేకం చేస్తున్న విష్ణుమోహన్‌రావు దంపతులు

పండుగ అడ్వాన్సునిచ్చే 167జీవో..

బోనకల్, డిసెంబరు 31: ఉద్యోగులకు పండుగ అడ్వాన్స్ మంజూరు చేసేందుకు ఇటీవల జారీచేసిన జీవో 167 (20-09-2017) ప్రకారం వేతన స్కేల్ 26600-77030 లేదా అంతకన్నా తక్కువ స్కేల్ ఉన్న ఉద్యోగులకు రూ.7500, నాల్గో తరగతి ఉద్యోగులకు రూ.5000 తీసుకోవచ్చు. ఉద్యోగి మరణించిన సందర్భంలో సీపీఎస్ డబ్బులను తీసుకోవడానికి 103-జీడీ ఫారంలో సంబంధిత పత్రాలు జతపరచాలి. చివరి నెల చందా చెల్లించిన డీడీవో ద్వారా ట్రెజరీ అధికారులు ద్వారా పీఆర్‌ఏ ముంబైకి పంపితే బ్యాంక్ ఖాతాలో డబ్బులు జమవుతాయి. ఉపాధ్యాయులకు ఒకరోజు కూడా మెడికల్ లీవ్ మంజూరు చేయవచ్చు. ఏపీ ఎల్‌ఆర్-1993 రూల్స్ 13, 15బీ ప్రకారం వైద్య కారణాలపై కమ్యూటెడ్ సెలవు లేదా అర్ధవేతన సెలవు ఒక్కరోజు కూడా మంజూరు చేయవచ్చు. కనీస పరిమితి లేదు.



వ్యాపారంలో స్థిరపడాలనుకున్నా

- సృజన్‌కుమార్, సబ్‌రిజిస్ట్రార్, ఖమ్మం

ఇంటర్వ్యూ

● ఖమ్మం మామిళ్లగూడెం



' వ్యాపారంలో స్థిరపడాలనుకున్నా.. కానీ నాన్న మరణంతో ఊహించని విధంగా ఉద్యోగంలో చేరా.. మధ్యతరగతి కుటుంబం కావడంతో చిన్నతనం నుంచే ఎన్నోఇబ్బందులను ఎదుర్కొన్నా..' అంటూ తన జీవిత విశేషాలను 'ఆంధ్రజ్యోతి'తో పంచుకున్నారు ఖమ్మం రూరల్ సబ్‌రిజిస్ట్రార్ దామెర సృజన్ కుమార్. అందరితో కలివిడిగా ఉండే సృజన్‌కుమార్ స్వగతం మీకోసం..

మాది మధ్యతరగతి కుటుంబం

వరంగల్ జిల్లా హన్మకొండకు చెందిన వాణ్ని. అమ్మ నిర్మల, నాన్న డీపీ రాజు. నాన్న రిజిస్ట్రేషన్ శాఖలో రిజిస్ట్రార్‌గా పనిచేసేవారు. ఒకటో తరగతి నుంచి నేను ప్రభుత్వ పాఠశాలలో చదివా. బీఎస్సీ డిగ్రీ క్యాంపస్‌లో చదివా. చదువులో ముందుండే వాణ్ని.

నాన్న మరణం తీరని లోటు

వాస్తవానికి నేను వ్యాపారంలో స్థిరపడాలని అనుకున్నా. నాన్న డీపీ రాజు 2005లో అకాల మరణం చెందారు. దీంతో నేను కారుణ్యనియామకం కింద ఉద్యోగంలో చేరాల్సి వచ్చింది. ఆయన మరణం మాకుటుంబానికి తీరని లోటయ్యింది. ఆ తర్వాత నుంచి నా కుటుంబ భారమంతా మోయాల్సి వచ్చింది. చెల్లి, తమ్ముడిని నేనే చదివించా.

నాన్నే నాకు ప్రోత్సాహం

నాన్న ఉద్యోగం చేస్తూనే నాపై ఎక్కువగా శ్రద్ధపెట్టేవారు. ఆయన ప్రోత్సాహంతోనే చదువులోనూ రాణించా.. వ్యాపారంలో సెటిల్ అవుదామనుకున్నా. కానీ ఆయన చనిపోయి నాకు వెలుగునిచ్చారు. ఆయన అడుగుజాడల్లోనే నడుస్తా. చదువుకునే రోజుల్లో ప్రభాకరన్ అనే మాస్టారు నాకు ప్రోత్సాహాన్నిచ్చేవారు. బిజినెస్ మెళకువలు.. సమాజంలో ఎలా రాణించాలన్న విషయాలను విశదీకరించి చెప్పేవారు... ఆయన మాటలే నేడు నాకు మార్గదర్శకంగా ఉన్నాయి..

మాది పెద్దలు కుదిర్చిన పెళ్లే

నాన్న చనిపోవడం.. ఉద్యోగం రావడంతో పెద్దలు కుదిర్చిన అమ్మాయితోనే 2006లో పెళ్లయ్యింది. నా భార్య పేరు మేఘన. ఉద్యోగ రీత్యా నిత్యం బిజీగా, టెన్షన్‌గా ఉండే పరిస్థితి మాది. అందుకే పిల్లల బాధ్యత అంతా నాభార్యే చూసుకుంటుంది. ఆమె ప్రోత్సాహం కూడా నాకు వెన్నుతట్టినట్లు ఉంటుంది. ఇద్దరు పిల్లలు. వారికి కూడా సామాజిక అంశాలు, సమాజంలో పరిస్థితులపై నిత్యం అవగాహన కల్పిస్తుంటాం. మానవ సేవే మాధవ సేవ. తోటివారికి సాయం చేస్తే దేవుడిని సాయం చేసినట్లే.

సాగర్ ఆయకట్టులో..

పాలవెల్లువ



- ఆదర్శంగా నిలుస్తున్న పల్లెలు
- ప్రతి ఇంట్లో పాల ఉత్పత్తిదారులే..!
- పంటలతో పాటు పాడిపైనే రైతుల మక్కువ
- రోజుకు వెయ్యి లీటర్లకు పైగా ఉత్పత్తి
- ప్రభుత్వ, ప్రయివేటు డెయిరీలకు సరఫరా

● కూసుమంచి, డిసెంబరు 31

పచ్చని పొలాలు.. పాడిపంటలు.. గలగలా పారే సెలయేర్లు.. ఈపేర్లు వింటే గుర్తుకు వచ్చేది పల్లెలు. అయితే ఈపల్లెలలో విరివిగా లభించే చిక్కటి పాలు. పెరుగు. వెన్న ఇప్పుడు మచ్చుకైనా కనిపించడం లేదు. గేదెలు, ఆవుల పెంపకం ఆర్థికంగా భారం కావడంతో పూర్తిగా తగ్గిపోయింది. ఏఊరుకు వెళ్లినా పాలపాకెట్లు, రెడీమేడ్ పెరుగు పాకెట్లు కనిపిస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో సాగర్ ఆయకట్టు పల్లెలు ఇందుకు భిన్నంగా కనిపిస్తున్నాయి. ప్రతీ ఇంట్లో గేదెలు పెంచుతున్నారు. వ్యవసాయంతో పాటు పాడి పరిశ్రమపై ఎక్కువగా మక్కువ చూపుతున్నారు. ప్రభుత్వ, ప్రయివేటు డెయిరీలు ఈగ్రామాల నుంచి ఉద యం, సాయంత్రం సుమారు వెయ్యి లీటర్ల పాలు సేకరిస్తుండటం విశేషం.

ఖమ్మం జిల్లాలోని కూసుమంచి మండలంలోని జక్కేపల్లి, పెరికశింగారం, రాజుపేట, ఈశ్వరమాధారం, మల్లాయిగూడెం, గోరీలపాడుతండ, గట్టుసింగారం గ్రామాలలో సుమారు 900 గడపలుంటాయి. ఈగ్రామాల చుట్టు సాగర్ ప్రధానకాల్వ, పాలేరు పాతకాల్వ ఉండటంతో నిత్యం కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతోంది. దీంతో వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుంటారు. నీటి సదుపాయం ఉండటంతో స్థానిక రైతులు వరి, చెరుకు పంటలు సాగు చేస్తుంటారు. మొదటినుంచి పాల ఉత్పత్తితో పాటు వ్యవసాయం ఆధారపడి జీవిస్తుంటారు. దాదాపు 75శాతం మంది ఇళ్లలో పాడిపశువులు ఉన్నాయి. ప్రతిఇంట్లో కనీసం నాలుగైదు గేదెలుంటాయి. ఒక్కోఇంట్లో ప్రతిరోజు కనీసం ఐదు లీటర్ల వరకు పాల ఉత్పత్తి ఉంటుందని స్థానికులు చెబుతున్నారు.



డెయిరీ కేంద్రంలో పాలు అందజేస్తున్న మహిళ



పాడితో అదనపు ఆదాయం

ఈ గ్రామాలలో వరి, చెరకు పంటలు ప్రధానంగా పండిస్తుంటారు. దీంతో వ్యవసాయ పనులకు వెళ్లే సమయంలోనే పశువులను తమవెంట తోలుకెళుతుంటారు. మరికొందరు ఇంట్లోనే కట్టేసుకుని మేత వేస్తుంటారు. వరిసాగు చేస్తుండటంతో గేదెలకు కావాల్సిన గడ్డి కొనాల్సిన పనిఉండదు. తవుడు మాత్రం కొనుగోలు చేస్తుంటారు. దీనికి క్వింటాల్‌కు సుమారు రు.2000 ఖర్చు అవుతుందని రైతులు వివరించారు. మొత్తంగా రెండు గేదెలున్న రైతు అన్ని ఖర్చులు పోను నెలకు రూ. ఆరు వేలకు పైగా ఆదాయం ఉంటుందని వివరించారు. గౌడి గేదెలు ఉన్న రైతులకు ఇంకా ఎక్కువ ఆదాయం ఉందని చెపుతున్నారు.

నాణ్యతను బట్టి ధర

ఈపల్లెలలో విజయ డెయిరీతో పాటు ఐదు ప్రైవేటు డైరీలు రైతులనుంచి నిత్యం పాలను సేకరిస్తుంటాయి. స్థానికంగా రు.40లకు విక్రయిస్తుండగా, డెయిరీకి మాత్రం పాలలోని నాణ్యతను బట్టి ధర లభిస్తుంది. లీటరు 10శాతంఫ్యాట్ పాలకు రు.58, ఏడు శాతం ఫ్యాట్ పాలకు రు.43 ధర లభిస్తుందని రైతులు చెబుతున్నారు. మొత్తంగా పాలకు సాగర్ ఆయకుట్టు పల్లెలు కేరాఫ్‌గా నిలిచాయి.

ప్రభుత్వ ప్రోత్సాహం

సాగర్ ఆయకట్టు పల్లెలలో రైతుల ఆసక్తిని గమనించిన విజయడెయిరీ రైతులను ప్రోత్సహిస్తోంది. పాల ఉత్పత్తులను పెంచేందుకు దాణా బస్తాలు, రుణ సదుపాయంపై పశువులను అందించింది. గత కొన్నాళ్లుగా ఎటువంటి దాణా సరఫరా చేయడం లేదని, సబ్సిడీలు అందించడం లేదని రైతులు, డెయిరీ నిర్వాహకులు వాపోతున్నారు. తెలంగాణ ప్రభుత్వం కూడ రైతుల ఆసక్తిని గమనించి గేదెలను రాయితీపై అందించాలని కోరుతున్నారు. పెద్దఎత్తున పాలను సరఫరా చేస్తున్నందున అందుకు అవసరమైన సహకారాన్ని అందించాలని కోరుతున్నారు.



పాలు సేకరిస్తున్న దృశ్యం




కేంద్రంలో పాలు విక్రయిస్తున్న రైతు

(Dwaraka) https://t.me/telugudailynews

ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



ఖమ్మం

సోమవారం 1 జనవరి 2018

ఆదివారం గరిష్ఠ ఉష్ణోగ్రత 31 । కనిష్ఠం 18



న్యూ జోష్

- జిల్లాలో నూతన సంవత్సర సందడి
- అర్ధరాత్రి అంబరాన్నంటిన సంబురాలు
- కేక్ కటింగ్‌లు, డ్యాన్సులతో హంగామా

14

టార్గెట్ -2018

- ఎన్నికల సంవత్సరంగా నిలవనున్న న్యూ ఇయర్
- కీలకం కానున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు
- పార్టీలకు పరీక్షా సమయంగా కొత్తఏడాది

సెంటర్‌స్ప్రెడ్‌లో



ఖమ్మంలోని ఓ హాస్టల్‌లో విద్యార్థినుల కేరింతలు

ఈ-పోస్ సరే..

ఖాళీల సంగతేంటీ..!

- చౌకదుకాణల్లో 'బినామీ'లదే రాజ్యం
- ఉమ్మడి జిల్లాలో 73దుకాణాలకు ఇన్‌చార్జ్‌లే దిక్కు



రేషన్ అక్రమాలను అరికట్టేందుకు ప్రజాపంపిణీలో 'ఈ-పోస్' వ్యవస్థను అమలు చేసేందుకు సమాయత్తమవుతున్న అధికారులు.. క్షేత్రస్థాయిలో సమస్యలను విస్మరిస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఉమ్మడి జిల్లాలో అనేక రేషన్‌దుకాణాలకు డీలర్లు లేకపోవడంతో ఇన్‌చార్జ్‌లతోనే నిడిపిస్తున్నారు. అయితే ఇలా ఒకే డీలరు అనేక దుకాణాలు నిర్వహించడం వల్ల సరుకుల పంపిణీ సరిగా జరగడంలేదని, ఇదే అదునుగా అక్రమాలు జరుగుతున్నాయని పలువురు ఆరోపిస్తున్నారు. పైగా 'ఈ-పోస్' అమలుతో నిర్ణీత కాలంలోనే సరుకులు పంపిణీ చేసే అవకాశం ఉండడంతో డీలర్ల కొరతతో లబ్ధిదారులకు సక్రమంగా సరుకులు అందే అవకాశం ఉండదన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

14

- ఖమ్మం కలెక్టరేట్



వైరాలో మిషన్ భగీరథ ట్రయల్‌ను ప్రారంభిస్తున్న మంత్రి

ఉగాది నాటికి..

ప్రతి ఇంటికీ తాగునీరు

- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 32లక్షల మందికి నీటి సరఫరా
- ఆర్అండ్‌బీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు
- వైరాలో మిషన్ భగీరథ ట్రయల్‌రన్ ప్రారంభోత్సవం

సెంటర్‌స్ప్రెడ్‌లో

ఖమ్మంలో టీఆర్ఎస్ భవన్

- నేడు ప్రారంభించనున్న మంత్రి తుమ్మల

11



దేశానికే ఆదర్శంగా కేసీఆర్ పాలన

పోచవరంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి

14

(Dwaraka) https://t.me/telugudailynews

మాజీ సర్పంచ్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ

తల్లాడ, డిసెంబరు 31: తల్లాడ మండలం మల్లవరం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన మాజీ సర్పంచ్ కటికి లక్ష్మయ్య కుటుంబాన్ని ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి పరామర్శించారు. లక్ష్మయ్య భార్య పిచ్చమ్మ ఇతర కుటుంబస భ్యులను ఎంపీ ఓదార్చారు.



మొక్కపోచమ్మతల్లికి బోనాల సమర్పణ

- గ్రామాల నుంచి వేలాదిగా పోటెత్తిన భక్తులు



మొక్కపోచమ్మకు మొక్కులు చెల్లించేందుకు పోటెత్తిన భక్తులు





బోనాలు సమర్పించేందుకు తరలివచ్చిన మహిళలు, పూజల దృశ్యం

తల్లాడ, డిసెంబరు 31: తల్లాడ మండలం కాటన్‌పార్కు ప్రాంగణంలో కొద్దిరోజుల క్రితం వెలిసిన స్వయంభు మొక్కపోచమ్మతల్లికి ఆదివారం ఘనంగా భక్తులు మొక్కులు చెల్లించారు. తల్లాడ, ఏన్కూరు, జూలూరుపాడు పరిసర మండలాలు, గ్రామాలనుంచి వేలాదిగా భక్తులు తరలివచ్చారు. నర్సింహారావుపేట గ్రామంలోని ప్రతి ఇంటినుంచి పోచమ్మతల్లికి బోనాలు సమర్పించుకున్నారు. పోచమ్మతల్లికి పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు సమర్పించుకున్నారు. అనిపెద్ది సుబ్రహ్మణ్యశర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు జరిగాయి. భారీగా భక్తులు తరలిరావటంతో కాటన్‌పార్కు అంతర్గత రోడ్లు, తల్లాడ-కొత్తగూడెం ప్రధాన రహదారి భక్తుల రాకపోకలతో కిక్కిరిసిపోయింది.

విశ్రాంత ఉపాధ్యాయుడు ముళ్లపూడి మృతి



కామేశ్వరరావు (ఫైల్)

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 31: విశ్రాంత ఉపాధ్యాయుడు ముళ్లపూడి కామేశ్వరరావు(78) అనారోగ్యంతో ఆదివారం మృతిచెందారు. ఉద్యోగవిరమణ అనంతరం హైదరాబాద్‌లో నివాసం ఉంటున్న కుమారుడు నివాస్ వద్ద ఉంటున్నారు. వయోలిన్ సంగీత విద్వాంసునిగా, పౌరాణిక నటుడిగా మంచి పేరు తెచ్చుకున్నారు. ఆయన మృతి పట్ల సృజన సాహితీ సమాఖ్య బాధ్యులు, పలు స్వచ్ఛంద సేవా సంస్థ నిర్వాహకులు వాసు, రామకృష్ణ, మధుసూదన్‌రాజు, సీతారావమ్మ, చిత్తులూరి ప్రసాద్, ఉడతనేని అప్పారావు, విశ్రాంత ఉపాధ్యాయుల అధ్యక్షుడు చెంచిరెడ్డిలు సంతాపం తెలిపారు.

'ప్రతి ఒక్కరూ యూనియన్ సభ్యత్వం కలిగిఉండాలి'

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 31: సత్తుపల్లి పట్టణంలోని మోటార్ మెకానిక్‌లు సభ్యత్వం కలిగివుండాలని యూనియన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలో జరిగిన మెకానిక్‌ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలో పని చేస్తున్న మెకానిక్‌లు జనవరిలోపు సభ్యత్వం తీసుకోవాలని, మార్చిలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ పూర్తవుతుందన్నారు. సభ్యత్వ నమోదు కోసం ఆధార్‌కార్డు, ఫొటోతో యూనియన్ బాధ్యులను సంప్రందించాలని కోరారు. ప్రతినెలా యూనియన్ నిర్వహించే సమావేశాలకు హాజరుకావాలని, తమ సమస్యలను సంఘం దష్టికి తీసుకురావాలని కోరారు. అనంతరం జిల్లా యూనియన్‌లో పట్టణానికి చెందిన మెకానిక్ ప్రసాద్ మేస్త్రిని కార్యదర్శిగా ఎన్నుకోవడంపట్ల యూనియన్ బాధ్యులు హకీం, అజార్, వాహిద్, వీరాస్వామి, తాళ్లూరి భాస్కర్, బాజి, గౌస్, సుబాని, శ్రీకాంత్, రవికుమార్, మురళి, సత్యం, అబ్దుల్లా, నాని, మురళి అభినందించారు.

మీసేవా నిర్వాహకురాలికి రాష్ట్రస్థాయి అవార్డు



అవార్డు అందుకుంటున్న వెంకటరమణ

సత్తుపల్లి, డిసెంబర్ 31: పెనుబల్లిలోని లక్ష్మణ్ కంప్యూటర్స్ మీసేవా నిర్వాహకురాలు పానుగళ్ల వెంకటరమణకు డిజిదాన్ రాష్ట్రస్థాయి అవార్డును హైదరాబాద్‌లో తెలంగాణ ఐటీఈసీ శాఖ టీఐటీఏ సమక్షంలో శనివారం అవార్డును అందజేశారు. జేఎన్‌టీయూ క్యాంపస్‌లో డిజిదాన్ 100 కె అవార్డుల పంపిణీలో భాగంగా వెంకటరమణకు క్యాష్‌ప్రైజ్ అందజేశారు. జిల్లా నుంచి మొదటి స్థానం సాధించిన లక్ష్మణ్ కంప్యూటర్స్ మీసేవా నిర్వాహకురాలు రాష్ట్రస్థాయిలో నిలిచినందుకుగాను రాష్ట్ర మీసేవా ఈఎస్‌బీ కమిషనర్ వెంకటేశ్వరరావు, పీఎస్‌ఈపీఐటీయే ద్వారా ఈప్రైజ్‌మనీని ఆమెకు అందజేశారు. ఈసందర్భంగా ప్రైజ్‌మనీతోపాటు విన్నింగ్ అవార్డు సర్టిఫికెట్‌ను కూడా అందజేశారు. ఈకార్యక్రమంలో ఐటీఈసీ శాఖ ప్రతినిధులు ఎంపీ కొండా విశ్వేశ్వర్, సీఎస్‌ఈల ప్రతినిది రాజ్‌కిషోర్, సీఐటీయూ ప్రతినిధులు పాల్గొన్నారు.

కందుకూరు రైతుకు 'ఉత్తమ' పురస్కారం



సత్యనారాయణరెడ్డిని సన్మానిస్తున్న మంత్రి

వేంసూరు, డిసెంబర్ 31: వేంసూరు మండలం కందుకూరు గ్రామానికి చెందిన గొర్ల సత్యనారాయణరెడ్డికి రాష్ట్రస్థాయి ఉత్తమరైతు అవార్డు లభించింది. హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన ఉత్తమరైతు పురస్కార ప్రధానోత్సవాల్లో రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖమంత్రి తన్నీరు హరీష్‌రావు చేతుల మీదుగా సత్యనారాయణరెడ్డి అవార్డు అందుకున్నారు. ఈసందర్భంగా ఉత్తమ రైతు సత్యనారాయణరెడ్డిని మంత్రి హరీష్‌తోపాటు పలువురు ఘనంగా సన్మానించారు. సత్యనారాయణరెడ్డిని హైదరాబాద్‌కు వ్యవసాయశాఖాధికారి వై.శ్రీనివాసరావు తీసుకువెళ్లారు. కందుకూరు రైతుకు రాష్ట్రస్థాయి ఉత్తమపురస్కారం దక్కడంతో గ్రామంతోపాటు పలువురు రైతులు సత్యనారాయణరెడ్డిని అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ మహిళ మృతి



చికిత్స పొందుతూ మృతిచెందిన లక్ష్మి

సత్తుపల్లి, డిసెంబర్ 31: రామచంద్రరావుబంజర్ గ్రామంలో లారీ-ఆటో ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం అర్ధరాత్రి మరకాల లక్ష్మి మృతిచెందింది. రామచంద్రరావుంబంజర్ గ్రామానికి చెందిన లక్ష్మి శనివారం రాత్రి జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. ఆమెను పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించి ప్రథమచికిత్స అనంతరం మెరుగైన వైద్యంకోసం ఖమ్మం తరలించారు. అక్కడ చికిత్స పొందు తూ శనివారం అర్ధరాత్రి మృతి చెందినట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాద బాధితులను పరామర్శించిన సండ్ర

శనివారం రాత్రి రామచంద్రరావుబంజర్ గ్రామంవద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్సపొందుతూ ఒక మహిళ మృతి చెందగా, 15మంది మహిళలకు గాయాలైన విషయం విదితమే. బాధిత కుటుంబాలను ఆదివారం సత్తుపల్లి శాసనసభ్యుడు సండ్ర వెంకటవీరయ్య పరామర్శించి సానుభూతి తెలిపారు.. రామచంద్రరావుబంజర్ గ్రామానికి చెందిన కూలీలు కుప్పెనకుంట్ల వరినాటుకు వెళ్లి తిరిగి ఇంటికి చేరుకునే క్రమంలో లారీ వెనుక నుంచి ఢీకొట్టింది. మరకాల లక్ష్మి చికిత్స పొందుతూ మృతిచెందగా, మరో 15 మంది గాయపడ్డారు. వారి కుటుంబాలను ఆయన పరామర్శించారు. లక్ష్మికి ఏడేళ్ల పాప ఉంది. ఆమె భర్త కోటేశ్వరరావును మిగిలిన బాధితుల కుటుంబాలను ఆయన పరామర్శించారు. ఆయనవెంట టీడీపీ మండల అధ్యక్షుడు ముక్కర భూపాల్‌రెడ్డి, రామచంద్రరావుబంజర్ గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు కొత్తగుండ్ల అప్పారావు, యలమర్తి శ్రీనివాసరావు, యలమర్తి నాగాంజనేయరావు, ఎమ్మార్పీఎస్ నాయకులు కొలికపోగు వెంకటేశ్వరరావు, తడికమళ్ల చిరంజీవి, శ్రీను, మధు, మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు విద్యార్థుల ఎంపిక

మధిర రూరల్, డిసెంబరు 31: బీఈజీఈఎస్ వారి ఉపకార వేతనాలకు మధిర మండలం దెందుకూరు గ్రామానికి చెందిన ప్రభుత్వ హైస్కూల్ విద్యార్థులు ముగ్గురు ఎంపికైనట్టు పాఠశాల హెచ్‌ఎం ప్రదీప్‌కుమార్ తెలిపారు.

మీ సేవలో 'ఆంధ్రజ్యోతి'

పాఠకులకు 'ఆంధ్రజ్యోతి'ని మరింత చేరువ చేయడానికి స్థానిక విలేకరుల ఫోన్ నంబర్లను ఇస్తున్నాం.. అవినీతి, అక్రమాల సమాచారాన్ని అందించండి. మీ వివరాలు గోప్యంగా ఉంచుతాం

సత్తుపల్లి	9985411343
సత్తుపల్లి రూరల్	8501943215
వేంసూరు	9966944799
పెనుబల్లి	9949931415
కల్లూరు	9491541765
తల్లాడ	9866673481

సినిమాలు

సత్తుపల్లి

• శ్రీనివాస	ఒక్కక్షణం
• శ్రీబాలాజీ	హలో
• సాయి బాలాజీ	ఎంసీఏ
• శ్రీకృష్ణ	దెయ్యం ఉందా లేదా

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సండ్ర



నూతన సంవత్సర కేక్‌ను కట్ చేస్తున్న ఎమ్మెల్యే సండ్ర

ఖమ్మం కలెక్టరేట్: కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్‌ను ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్రవెంకటవీరయ్య కలిశారు. క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసిన సండ్ర తిరుమలేశుని క్యాలెండర్‌తోపాటు డైరీ అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నియోజకవర్గ ప్రజలకు నూతనసంవత్సర శుభాకాంక్షలు

సత్తుపల్లి, డిసెంబర్ 31:సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం సత్తుపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ముందస్తు నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. ఈసందర్భంగా న్యూఇయర్ కేక్‌ను కట్‌చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సరంలో నియోజకవర్గంలోని ప్రతిఒక్కరూ సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో ఉండాలని కోరుకున్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం క్యాలండర్, డైరీలను ఆవిష్కరించి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కూసంపూడి మహేష్, దొడ్డా శంకరరావు, అద్దంకి అనిల్‌కుమార్, దూదిపాళ్ల రాంబాబు, చాంద్‌పాషా, మహేష్, కృష్ణ, వెలిసాల లక్ష్మణాచారి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టర్‌కు టీటీడీ క్యాలెండర్‌ను అందిస్తున్న సండ్ర

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

పార్టీ ఆదేశిస్తే పోటీకి సిద్ధం

జడ్పీచైర్‌పర్సన్ కవిత

మధిర రూరల్, డిసెంబరు 31: వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో పార్టీ ఆదేశిస్తే పోటీచేసేందుకు సిద్ధంగా ఉన్నానని జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత తెలిపారు. ఆదివారం మధిరలో ఎంపీపీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వ ఉద్యోగాన్ని వదులుకొని రాజకీయాల్లోకి వచ్చినట్లు తెలిపారు. రానున్న శాసనసభ ఎన్నికల్లో పార్టీ ఆదేశిస్తే మధిర నుంచైనా పోటీచేస్తానన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశీస్సులతో జిల్లాపరిషత్ చైర్‌పర్సన్‌గా అన్నిప్రాంతాల్లో పర్యటిస్తూ అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు వివరించారు. రాష్ట్రప్రభుత్వం పెద్దఎత్తున సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెడుతోందన్నారు. మంత్రి తుమ్మల ఖమ్మంజిల్లా అభివృద్ధికి పెద్దపీటవేస్తున్నారని సాగు, తాగు, రోడ్ల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు తీసుకువచ్చి అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఈసమావేశంలో ఎంపీపీ వేమిరెడ్డి వెంకట్రావమ్మ, జడ్పీటీసీ మూడ్ ప్రియాంక, టీఆర్ఎస్ నాయకులు వేమిరెడ్డి లక్ష్మారెడ్డి, వెలగపూడి శివరాంప్రసాద్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న జడ్పీచైర్‌పర్సన్ కవిత

క్రీడాకారులను ప్రోత్సహించడం అభినందనీయం

ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి

కొణిజర్ల,డిసెంబరు 31: క్రీడాకారులను ప్రోత్సహించేందుకు పల్లిపాడుకు చెందిన ఫ్రెండ్స్‌యూత్ క్రీడలను నిర్వహించడం అభినందనీయమని ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. కబడ్డీ, వాలీబాల్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు ఆదివారం ఎంపీ బహుమతులు అందజేశారు. ఎంపీ మాట్లాడుతూ యువత క్రీడల్లో ఆసక్తి చూపినట్లు సమాజాభివృద్ధికి కూడా కృషిచేయాలన్నారు. ఫ్రెండ్స్‌యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్ క్రీడలు, సేవాకార్యక్రమాల్లో చూపిస్తున్న ఆసక్తి అభినందనీయమన్నారు. అనంతరం విజేతలకు బహుమతులను అందజేశారు. ఈకార్యక్రమంలో ఫ్రెండ్స్‌యూత్ అధ్యక్షుడు తాటిపల్లి సుధీర్, టీఆర్ఎస్ నాయకులు బొర్రా రాజశేఖర్, రాయల పుల్లయ్య, తాళ్లూరి చిన్నపుల్లయ్య, కోసూరి శ్రీను, కొనకంచి మోష స్థానిక యూత నాయకులు తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులను అందజేస్తున్న ఎంపీ

ప్రాథమిక విద్యలో సంస్కరణలు తేవాలి

● యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి నర్సింహారావు

బోనకల్, డిసెంబరు 31: ప్రభుత్వం విద్యాకమిషన్‌ను నియమించి ప్రాథమిక విద్యలో సంస్కరణలను తీసుకురావాలని యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి బండి నర్సింహారావు డిమాండ్ చేశారు. బోనకల్‌లో ఆదివారం జరిగిన ఆసంఘ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉద్యోగులకు సీపీఎస్ విధానం శాపంగా మారిందన్నారు. ప్రాథమిక పాఠశాలల్లో కేజీ తరగతులను ప్రవేశపెట్టాలని, తరగతికొక ఉపాధ్యాయుడిని నియమించాలని కోరారు. మండలాన్ని ప్రాతిపదికగా తీసుకొని 10 నుంచి 12 ప్రాథమిక పాఠశాలలను ఆదర్శ పాఠశాలలుగా మార్చాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ నాయకులు గుగులోతు రామకృష్ణ, పిల్లలమర్రి అప్పారావు, నరసింహారావు, శ్రీనివాసరావు, లవకుశ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న నర్సింహారావు

భక్తిశ్రద్ధలతో అయ్యప్ప పడిపూజ

బోనకల్, డిసెంబరు 31: మండలంలోని రావినూతల గ్రామంలో ఆదివారం అయ్యప్ప పడిపూజా కార్యక్రమాన్ని దీక్షాపరులు అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. గురుస్వాములు గుర్రం నరేష్, వెంకటేశ్వర్లు వేదమంత్రాలతో పూజలు చేశారు.


అయ్యప్పకు అభిషేకాలు చేస్తున్న దృశ్యం

సామాజిక అంశాలకు అద్దంపట్టిన కవిత్వం

● తెలుగుభాషా పండితుడు గంగుల బాబు

సత్తుపల్లి, డిసెంబర్ 31: సమాజంలోని అనేక సమస్యలను ఇతివృత్తాలుగా మలచుకుని జువ్వా లక్ష్మీనారాయణ చేసే వృథల వ్యవసాయం, బొబ్బిలి జోసెఫ్ రచించిన చైతన్యదీపిక పుస్తకాలను కవిత్వీకరించారని తెలుగు భాషా పండితుడు గంగుల బాబు అన్నారు. ఆదివారం విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం భవనంలో వేయి వృథల వ్యవసాయం, చైతన్యదీపిక పుస్తకాలను ఆవిష్కరించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ కవి సామాన్య సమస్యలపై కళ్లకు కట్టినట్లుగా తమ పుస్తకాల్లో రచించారని అభినందించారు. ఈకార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయుల సంఘం బాధ్యులు చెంచిరెడ్డి, రామిశెట్టి సుబ్బారావు, గంగుల బాబు, ఏఎస్.ప్రకాషరావు, చల్లారి వెంకటేశ్వరరావు, అజయ్‌కుమార్, కేశవరెడ్డి, సీతారావమ్మలు పాల్గొన్నారు.


పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న దృశ్యం

నూతన సంవత్సర ఆనందహేలి


కేక్‌కట్ చేస్తున్న విద్యార్థులు

కొణిజర్ల, డిసెంబరు 31: కొణిజర్ల సూపర్ జెమ్స్ పాఠశాల విద్యార్థులు నూతన సంవత్సర కేక్ కట్‌చేశారు. విద్యార్థులతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు వారి ఆనందంలో పాలుపంచుకున్నారు.

నూరుశాతం పన్నుల వసూళ్లు

● డీపీవో శ్రీనివాసరెడ్డి


సమావేశంలో మాట్లాడుతున్న డీపీవో శ్రీనివాసరెడ్డి

మధిర రూరల్, డిసెంబరు 31: జిల్లాలోని అన్ని గ్రామపంచాయతీల్లో నూరుశాతం ఇంటిపన్నులు వసూలు చేసేట్టు చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఆదివారం మధిరలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో 2016-17ఆర్థిక సంవత్సరంలో 96.6 శాతం ఇంటిపన్నుల వసూళ్లతో రాష్ట్రంలో మూడోస్థానంలో నిలిచామని తెలిపారు. జిల్లాల విభజన అనంతరం ఖమ్మంజిల్లాలో 2017-18 ఆర్థిక సంవత్సరంలో ప్రథమస్థానంలో నిలిపేందుకు కృషిచేస్తున్నట్టు వివరించారు. జిల్లాలోని 20మండలాల్లో 427 గ్రామపంచాయతీల్లో 73,191 వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించామన్నారు. అన్ని పంచాయతీల్లో ఎల్ఈడీ బల్బులు ఏర్పాటుచేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు.

త్రిపుల్ తలాక్ రద్దుపై ముస్లిం మహిళల హర్షం

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 31: త్రిపుల్ తలాక్ నుంచి ముస్లిం మహిళలను కాపాడిన ప్రధాని మోదీ చిత్రపటానికి ముస్లిం మహిళలు క్షీరాభిషేకం చేసి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం సత్తుపల్లి పట్టణంలోని బీజేపీ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర బీజేపీ నాయకుడు కూసంపూడి రవీంద్ర, జిల్లా మైనార్టీ మోర్చా ఉపాధ్యక్షుడు షేక్ రహమతుల్లా ఆధ్వర్యంలో ముస్లిం మహిళలు ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం పలువురు ముస్లిం మహిళలు మాట్లాడుతూ పురుషాధిక్య ప్రపంచంలో అనేక అగచాట్లకు గురి అవుతున్న ముస్లిం మహిళ సమస్యల గురించి ఆలోచించి త్రిపుల్ తలాక్‌పై పార్లమెంట్‌లో బిల్లును ప్రవేశపెట్టి ముస్లిం మహిళ జీవితాల్లో ప్రధాని మోదీ వెలుగులు నింపారన్నారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు నాయుడు రాఘవరావు, భూక్యా శ్యాం సుందర్ నాయక్, సుదర్శన్ మిశ్రా, పాలకొల్లు శ్రీనివాసరావు, బండారు వెంకటేశ్వర్లు, నరేష్, సాయిచంద్ర, ముస్లిం మహిళలు షేక్ జాన్‌బీ, పర్వీన్, పాతిమా, యాకూబీ, హసీనా, మీరాబి, ఆషాబీ, రిజ్వానా, యూసఫ్‌బీ పాల్గొన్నారు.


మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న ముస్లిం మహిళలు

నూతన సంవత్సర క్యాలండర్ల ఆవిష్కరణ

సత్తుపల్లి రూరల్, డిసెంబర్ 31: నూతన సంవత్సర క్యాలండర్లను సత్తుపల్లి పట్టణంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా టీఎస్‌యూటీఎఫ్ క్యాలండర్, పాకెట్ డైరీలను మండల విద్యాశాఖాధికారి బి.రాములు ఆవిష్కరించారు. ఈకార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ బాధ్యులు చెరుకు శ్రీనివాసరావు, కె.వెంకటేశ్వరరావు, ఎం.రాజేశ్వరరావు, డి.ఉమామహేశ్వరరెడ్డి, అశోకచక్రవర్తి, మధుసూదన్‌రావు, సుబ్బలక్ష్మి, నాగమణి, మట్టపర్తి శ్రీనివాసరావు, రాహుల్, వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.


యూటీఎఫ్ క్యాలండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎంఈవో రాములు

ఆల్‌మేవా క్యాలండర్ ఆవిష్కరణ

ఆల్ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలండర్‌ను కల్లూరు ఏసీపీ బల్లా రాజేష్ ఆదివారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఏసీపీ రాజేష్ మాట్లాడుతూ ముస్లిం మైనార్టీలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లింలు ఎస్‌కె.భాషావలి, ఎండీ ఆసిఫ్, ఎస్‌కె.రఫి, ఆయూబ్ పాషా, జహీర్ పాషా, నసీంఖాన్, నసీరుద్దీన్,దస్తగిరి, సత్తార్, బద్రుద్దీన్ పాల్గొన్నారు.


ఆల్‌మేవా క్యాలండర్ ఆవష్కరణ

జమలాపురం ఆలయంలో నూతన వేడుకలకు ఏర్పాట్లు


ఆలయంలో ఏర్పాటుచేసిన బారికేడ్లు

ఎర్రుపాలెం, డిసెంబరు 31: తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన జమలాపురం శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాన్ని 2018నూతన సంవత్సర వేడుకలకు సర్వంసిద్ధం చేశారు. సోమవారం ఆలయంలో స్వామివారు, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నారు. వేలాదిగా భక్తులు తరలివస్తారని అంచనావేరకు బారికేడ్లు, మంచినీటి సౌకర్యం ఏర్పాటుచేసినట్లు ఆలయ ఈవో ఏవీ.రమణమూర్తి తెలిపారు.

గోపీ మృతితో రామకృష్ణాపురంలో విషాదం

మృతదేహాన్ని సందర్శించిన టీఆర్ఎస్ నాయకులు

చింతకాని, డిసెంబర్ 31: రూరల్ మండలం గోళ్లపాడు సమీపంలో మున్నేరులో ఈతకువెళ్లి మృతిచెందిన రామకృష్ణాపురం గ్రామానికి చెందిన దోమకొండ గోపి(19) మృతదేహం ఆదివారం స్వగ్రామానికి చేరడంతో గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. దోమకొండ వెంకటేశ్వర్లు, లక్ష్మి దంపతులకు కుమారుడు, కుమార్తె ఉన్నారు. వారిలో కుమారుడు గోపి ఖమ్మంలో ఇంటర్ చదువుతున్నాడు. శనివారం తోటి స్నేహితులతో కలిసి మున్నేరులో ఈతకు వెళ్లి గల్లంతైన గోపి ఆదివారం శవమై కనిపించడంతో కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. చదువుల్లో చురుగ్గా ఉండే కొడుకు మృతి చెందడంతో తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. స్వగ్రామం రామకృష్ణాపురం గ్రామానికి మృతదేహాన్ని తీసుకురావడంతో మృతదేహాన్ని చూసేందుకు గ్రామస్థులు కిక్కిరిశారు. మృతదేహాన్ని పరామర్శించిన టీఆర్ఎస్ నాయకులు గోపి మృతదేహాన్ని టీఆర్ఎస్ మధిర నియోజకవర్గ ఇన్‌చార్జ్ బొమ్మెర రామ్మూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య, నాయకులు మంకెన రమేష్, నూతలపాటి వెంకటేశ్వరావు, కటుంబరావు, సీతారామయ్య, రత్నకర్ తదితరులు సందర్శించి నివాళ్లు అర్పించారు. కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

(Dwaraka) https://t.me/telugudailynews

చెట్టు నుంచి జారిపడి గొర్రెల కాపరి మృతి

కల్లూరు,డిసెంబరు31: గొర్రెల కాపరి చెట్టుపై నుంచి జారిపడి మృతి చెందాడు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన బోగినబోయిన శ్రీనివాసరావు(40) ఈనెల 25న గొర్రెలను మేపేందుకు వెళ్లాడు. ఈక్రమంలో చెట్టుపైకిఎక్కి కొమ్మలు నరుకుతుండగా జారి పడ్డాడు. తీవ్ర గాయాల కారణంగా,పరిస్థితి విషమించడంతో ఖమ్మం తరలించారు. చికిత్స పొందుతూ శనివారం సాయంత్రం మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.

డెంగ్యూతో మహిళ మృతి

- మృతురాలి భర్త, కుమారుడికీ వ్యాధి లక్షణాలు


అబేదాబేగం(ఫైల్)

దుమ్ముగూడెం డిసెంబరు 31: దుమ్ముగూడెం మండలంలోని సీతానగరానికి చెందిన ఎండీ.అబేదాబేగం(31) డెంగ్యూ లక్షణాలతో ఆదివారం మృతిచెందారు. ఇటీవల జ్వరంతో బాధపడుతుండగా వారం క్రితం భద్రాచలంలోని ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం ఈనెల 30న విజయవాడ తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం మృతి చెందింది. కాగా మృతురాలి భర్త షంషుద్దీన్, కొడుకు షహెన్‌షాసైతం జ్వరంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది.

మిన్నంటిన రోదనలు

- విషాదసంద్రంలో ప్రవళిక, శ్రీనివాస్ కుటుంబం
- అశ్వారావుపేట ప్రభుత్వాస్పత్రిలో పోస్టుమార్టం
- ఇరుకుటుంబాల ఘర్షణ



ప్రవళిక మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే తాటి వెంకటేశ్వర్లు, రోదిస్తున్న శ్రీనివాస్ సోదరి, కుటుంబ సభ్యులు

అశ్వారావుపేట, డిసెంబరు31: ఊటుకూరి మీనా ప్రవళిక, వనమా శ్రీనివాస్ మృతదేహాలకు ఆదివారం అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రిలో శవపంచనామా నిర్వహించారు. శనివారం దమ్మపేట మండలం నెమలిపేటలో ప్రవళికను హత్య చేసి, శ్రీనివాస్ ఆత్మహత్య చేసుకోవటం తెలిసిందే. ఇరుకుటుంబాల బంధువులు, స్నేహితులు పెద్దఎత్తున ప్రభుత్వ ఆసుపత్రికి చేరారు. వారి రోదనలతో ఆస్పత్రి ప్రాంగణం మిన్నంటింది. ఈ మరణాలకు మీరంటే మీరే కారణమంటూ వాగ్వాదానికి దిగారు. దీంతో ఉద్రిక్తతలు నెలకొంది. దమ్మపేట ఎస్‌ఐ ప్రవీణ్ ఇరువర్గాలను దూరంగా పంపటంతో పరిస్థితి అదుపులోకి వచ్చింది. పంచనామా అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించారు

శ్రీనివాసరావు కుటుంబం చిన్నాభిన్నం

వనమా శ్రీనివాసరావు మృతదేహాన్ని స్వాధీనం చేసుకొనేందుకు అతడి బంధువులు ఆసుపత్రికి వచ్చారు. శ్రీనివాసరావు తల్లి చనిపోయింది.తండ్రి మరోవివాహం చేసుకున్నాడు. దీంతో శ్రీనివాసరావు, అతడి సోదరి అమ్మమ్మ తాతయ్యల వద్ద పెరిగాడు. ప్రస్తుతం హైదరాబాదులో ఓ ప్రైవేటు కంపెనీలో ఉద్యోగం చేస్తున్నాడు. శ్రీనివాస్ ప్రవళికను హత్యచేసి, తాను ఆత్మహత్యకు పాల్పడటంతో ఆ కుటుంభం చిన్నాభిన్నమైంది. సోదరి మాత్రమే మిగిలింది. తల్లి చనిపోవడం, తండ్రి దూరంగా ఉండటంతో, శ్రీనివాస్ ఆత్మహత్యకు పాల్పడటంతో వృద్ధులైన అమ్మమ్మ నానమ్మల రోదన అంతా ఇంతా కాదు.

పెళ్లికి నిరాకరించడంతోనే..

మృతులిద్దరూ దగ్గర బంధువులు. శ్రీనివాస్, ప్రవళికను వివాహమాడాలని భావించాడు. ఈ మేరకు కుటుంబ సభ్యులను కోరుతూ వచ్చాడు. ఈ నేపథ్యంలో ప్రవళికకు అశ్వారావుపేటకు చెందిన వ్యక్తితో వివాహం నిశ్చయించారు. విషయం తెలుసుకున్న శ్రీనివాస్ తనను వివాహం చేసుకోవాలని ఒత్తిడి తెచ్చాడు. లేకుంటే ఇద్దరం కలసి ఆత్మహత్యచేసుకుందామంటూ శనివారం ప్రవళికపై ఒత్తిడి చేసినట్టు సమాచారం. దీనికి ప్రవళిక నిర్విద్దంగా తోసిపుచ్చడంతో ఆమెను హత్యచేసి, తానూ ఆత్మహత్య చేసుకున్నాడు.

ఎమ్మెల్యే పరామర్శ

అశ్వారావుపేట ఎమ్మెల్యే ట్రైకార్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు ఆదివారం ఉదయం అశ్వారావుపేట వచ్చారు. ప్రవళిక కుటుంబ సభ్యులను పరామర్శించ్చారు. ప్రభుత్వ ఆసుత్రిలో మృతదేహాలను సందర్శించి, మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

రాత్రంతా భయం భయంగా విద్యార్థులు

నెమలిపేటలో కలవరం

దమ్మపేట, డిసెంబర్ 31: రోజూ పాఠాలు చెప్పే ఉపాధ్యాయురాలు కళ్లెదుటే హత్యకు గురికావటంతో విద్యార్థులంతా భయభ్రాంతులయ్యారు. శనివారం రాత్రంతా నిద్రలేకుండా గడిపారని తల్లిదండ్రులు తెలిపారు. రోజూ తమకు విద్యాబుద్దులు నేర్పే ఉపాధ్యాయరాలు రక్తపుమడుగులో కొట్టుకుంటూ ప్రాణాలు విడిచే సంఘటన చూసిన వారు కలత చెందారు. ప్రవళికను హత్య చేసి, ఆత్మహత్య చేసుకున్న శ్రీనివాసరావు సంఘటనతో నెమలిపేట ఉలిక్కిపడింది. మృతురాలి తండ్రి ఊటుకూరు శ్రీనివాస రావు ఫిర్యాదుతో ఎస్‌ఐ ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేశారు.

కుట్రపూరితంగా బస్సు దహనం

- వైరా ఘటనలో ఇద్దరి అరెస్టు
- మరో ఐదుగురిపై కేసు
- ఏసీపీ ప్రసన్నకుమార్


పోలీసుల అదుపులో నిందితుడు

వైరా, డిసెంబరు 31: వైరా ఆర్టీసీ బస్టాండులో బస్సు దహనం కుట్రపూరితమేనని ఏసీపీ డి.ప్రసన్న కుమార్ తెలిపారు. ఈకేసులో ప్రధాన నిందితుడు మాచర్ల క్రాంతి, నాలుగో నిందితుడు అన్నెపోగు నరేష్‌ను ఆదివారం సాయంత్రం అరెస్టు చేశారు. మధిర కోర్టుకు రిమాండ్ చేశారు. వైరా సీఐ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఏసీపీ ఈ వివరాలు వెల్లడించారు. ఈబస్సు దహనానికి సంబంధించి ఏడుగురిపై కేసు నమోదు చేశారు. డిసెంబర్ 17న మందకృష్ణ మాదిగను అరెస్టు చేయటం, బెయిల్ రాకపోవడంతో ప్రభుత్వ ఆస్తులు ధ్వంసం చేయాలనే ఒక పథక ప్రకారం కుట్రపన్నారు. గతనెల 21న సాయంత్రం ఖమ్మంలో కుట్రచేశారు. మాదిగ యువసేన రాష్ట్ర అధ్యక్షుడు, రఘునాథపాలెం మండలంలోని మంచుకొండకు చెందిన మాచర్ల క్రాంతి, ఈకేసులో రెండో నిందితుడు శరత్(ఆదిలాబాద్), మూడో నిందితుడు వినయ్‌చంద్ అలియాస్ నాని(కరీంనగర్) సమావేశమై ఒక పథకాన్ని రూపొందించారు. నల్గొండకు చెందిన లింగస్వామి, ఖమ్మానికి చెందిన తూరుగంటి అంజయ్యలతో చర్చించి వారి సలహాలు, సహకారం తీసుకున్నారు. ఖమ్మంలోని ఓ పెట్రోలు బంకులో రెండు బాటిళ్లలో నాలుగు లీటర్ల పెట్రోలు కొనుగోలు చేశారు. నాలుగో నిందితుడైన అన్నెపోగు సురేష్ డ్రైవర్‌గా కారులో 21వతేదీ రాత్రి వైరా చేరుకున్నారు. అర్థరాత్రి 1.20గంటల సమయంలో క్రాంతి, శరత్ బస్సులోపల పెట్రోలు చల్లి నిప్పంటించారు. వినయ్‌చంద్ జెండాలు, ప్లేకార్డులు ఏర్పాటుచేశారు. దాంతో మధిర డిపోనకు చెందిన బస్సు దహనమైంది. రూ.ఐదులక్షల నష్టం జరిగింది. ఈ సమావేశంలో వైరా సీఐ నాయుడు మల్లయ్య స్వామి, వైరా, చింతకాని, తల్లాడ ఎస్‌ఐలు టి.నరేష్, మొగిలి, మేడ ప్రసాద్ పాల్గొన్నారు.

గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం

ఖమ్మంరూరల్,డిసెంబర్ 31: ఈతకు వెళ్లి ఖమ్మం మున్నేరులోగల్లంతైన దోమకొండ గోపి(19)మృతదేహం ఆదివారం లభ్యమైంది. చింతకాని మండలం రామకృష్ణాపురానికి చెందిన వెంకటేశ్వర్లు, లక్ష్మి కుమారుడైన గోపి శనివారం మిత్రులతో కలిసి గోళ్లపాడు వద్ద ఉన్న మున్నేరులో సరదాగా ఈతకు వెళ్లాడు. ఈక్రమంలో లోతట్టు ప్రాంతలోకి వెళ్లిన ఆయన మునిగిపోయాడు. పోలీసులు గజఈతగాళ్లతో శనివారం అర్ధరాత్రి వరకూ వెతికారు. మృతదేహం దొరకలేదు. ఆదివారం ఉదయం మృతదేహాన్ని కనుగొన్నారు. పోలీసులు మృతదేహాన్ని ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.


గోపి మృతదేహం

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరి దుర్మరణం

మధిరలో ఒకరు, దుమ్ముగూడెంలో మరొకరు

మధిర రూరల్, డిసెంబరు 31: మధిర రైల్వే ఓవర్‌బ్రిడ్జిపై ఆదివారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతిచెందగా, మరొకరు తీవ్రగాయాలయ్యాయి. బైక్‌ను ఆటో ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. కృష్ణాజిల్లా నందిగామకు చెందిన ఫెరోజు శ్రీను (31) కార్పెంటర్‌గా జీవనం సాగిస్తున్నాడు. మధిరలో పనిచేసి మధ్యాహ్నం మూడుగంటల సమయంలో ద్విచక్ర వాహనంపై నందిగామవైపు వెళుతున్నాడు. మధిర రైల్వే ఆర్‌ఓబీ బ్రిడ్జిపై వెళ్తుండగా వెనుకవైపు నుంచి వచ్చాన ఆటో అతడి బైక్‌ను ఢీకొట్టింది. బైక్ నడుపుతున్న శ్రీను అక్కడికక్కడే మృతి చెందాడు. బైక్‌పై వెనుక కూర్చోన్న కొత్తగూడేనికి చెందిన బోణాల భాస్కర్‌రావుకు తీవ్రగాయాలయ్యాయి. చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేశారు.

ట్రాక్టర్ ఢీకొట్టగా మరొకరు..

దుమ్ముగూడెం: మండల పరిధిలోని బుర్రవేముల వద్ద ఆదివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. మరో యువకుడు గాయపడ్డాడు. వైట్ నాగారానికి చెందిన ముర్రం రమేష్ (21), పర్సిక శ్రీను మోటారు సైకిల్‌పై వెళుతుండగా.. ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో సురేష్ అక్కడికక్కడే మృతి చెందగా, శ్రీను గాయాలపాలయ్యాడు. సంఘటనా స్థలాన్ని ఏఎస్‌ఐ కృష్ణప్రసాద్ సందర్శించి, కేసు నమోదు చేశారు.


ఘటన ప్రదేశంలో శ్రీను మృతదేహం

ఆంధ్రజ్యోతి DAILY క్లాసిఫైడ్స్

DISTANCE EDUCATION

V Acharya Nagarjuna University Center for Distance Education B.A, B.Com, B.Sc, M.A, M.Com., M.Sc, MCA, MBA, JMC, IT, BLISc, M.LISc, M.S.W. Cell: 9848460142, 9490519191

KAK- 17-

WANTED

V S.S.C/Inter/I.T.I/ డిప్లొమా (పాస్/ఫెయిల్) ఐన 26మంది స్త్రీ/పులకు మా కంపెనీలో ఉద్యోగాలు జీ: 9500+బోనస్+కమిషన్+4500+ఫ్రీరూమ్ (నో ఫీజు) 32 సం॥ లోపువారు సింధూ ప్రమోషన్స్ M.R.O ఆఫీస్ రోడ్ D.E.O. ఆఫీస్ ఎదురు సందులో - ఖమ్మం. 9966151479

AJM: 1347

వెంటనే కావలెను

★ Govt (R) మీ సొంత మండలాల్లో & కంపెనీలల్లో DO's సూపర్ వైజర్స్ ATM సెక్యూరిటీ గార్డ్స్ (5th to Degree) స్త్రీ / పు కావలెను. జీతం : 12000/- ఫ్రీ రూం + మీల్స్. వెంటనే ఫోన్ చేయండి. ఉద్యోగం గ్యారెంటీ ప్రసన్న గ్రూప్స్ సెల్ : 8008755682, 9573067524

AJW-31

GOLD FINANCE

☞ సంప్ర॥ సెల్ : 99515 29962 బంగారం బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. స్పాట్ క్యాష్

AJB-442417

GOLD FINANCE

☞ బంగారం బ్యాంకులలో, ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈ రోజు మార్కెట్ ధర ప్రకారం అధిక ధరకు కొనబడును. సెల్ : 95739 44799

AJB-442471

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు. **బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.** పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

- మేనేజర్

ప్రకటనల కొరకు సంప్రదించవలసిన నెంబర్లు

BHADRACHALAM 9985411347

KOTHAGUDEM 9985401698, 9985400885

KHAMMAM 9985406151, 9985411337

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 1, 2, 3

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రముఖుల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తి చేస్తారు. ఏజెంట్లు, రిప్రజెంటేటివ్‌లు, బోధనారంగానికి చెందిన వారికి ప్రోత్సాహకరం. ఇంటర్వ్యూలలో విజయం సాధిస్తారు. ఒక వార్త కలవరపెడుతుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. వ్యూహాత్మకంగా వ్యవహరించి ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి.

మిథునరాశి: (మే21-జూన్21): నిర్ణయాలను సమీక్షించుకుంటారు. పెట్టుబడులు, బీమా, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలపై నిర్ణయానికి వస్తారు. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. విలువైన వస్తువులు కొనుగోలులో జాగ్రత్త అవసరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): రాజకీయాలు, సినిమా, టెలివిజన్ రంగాల వారికి ప్రోత్సాహకరం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. భాగస్వామి వ్యవహారశైలి ఆవేదన కలిగిస్తుంది. ఆధ్యాత్మిక, సాహితీ ప్రముఖుల్ని కలుసుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): వృత్తిపరమైన సమావేశాలలో కొన్ని ఇబ్బందులు ఎదురవుతాయి. హోటల్, ఆస్పత్రులు, బ్యాంకులు, సహకార సంఘాల ఉద్యోగులకు ఆర్థికంగా ప్రోత్సాహకరం. విందు వినోదాలకు ఖర్చులు అధికం.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి సత్ఫలితాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. పదవులు లభిస్తాయి. సంకల్ప సిద్ధికి అధికంగా శ్రమించాలి. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): విద్యాసంస్థల్లో ప్రవేశానికి ఏర్పాట్లు చేసుకుంటారు. ప్రయాణాలు, సమావేశాలకు అనుకూలం. కీలక సమాచారం అందుకుంటారు. రియల్‌ఎస్టేట్, ఫర్నిచర్ రంగాల వారు ఆచితూచి వ్యవహరించాలి.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): ఫీజులు, స్టేషనరీ కొనుగోలుకు నిధులు సర్దుబాటవుతాయి. పెట్టుడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. పూర్వమిత్రులను కలుసుకుంటారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లు, పెట్టుబడుల్లో నిదానం అవసరం. భాగస్వామ్యాలు లాభిస్తాయి. పందాలు, పోటీల్లో విజయం సాధిస్తారు. వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): కొత్త ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తారు. వైద్యం, యోగ, ధ్యానాలు, ఆహార నియమాలపై దృష్టి పెడతారు. వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక నిర్ణయాలకు తగిన సమయం కాదు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): విద్యార్థులకు శుభప్రదం. విదేశీ విద్య కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. ప్రియతములకు సంబంధించిన సమాచారం కలవరం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): భూమి లావాదేవీలకు అనుకూలం, నిర్మాణరంగం వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. బంధుమిత్రుల కలయికతో ఇంట్లో సందడి నెలకొంటుంది. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లలో అసౌకర్యం కలగవచ్చు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఆలయ సమాచారం..

● జమలాపురం వెంకన్న



కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
టీటీడీ సత్రం	12	00
సీహెచ్‌ఎన్‌ఎన్	10	08

సంప్రదించాల్సిన ఫోన్ నెం: 08749-279855
ఈవో రమణమూర్తి: 94910 00705
ప్రధాన అర్చకుడు ఉప్పల శ్రీనివాసశర్మ : 99895 07300

- *తెల్లవారుజామున 4.30గంటలకు ఆలయాన్ని తెరుస్తారు.*
- *5గంటలకు తీర్థబిందెలు తెచ్చే కార్యక్రమం.*
- *6.30కి మంగళహారతి, మంత్రపుష్పం సమర్పణ.*
- *ఉదయం 7.00గంటలకు బాలభోగ నివేదన.*
- *7.10 నుంచి 12గంటల వరకు సర్వదర్శనం, ఆర్జిత సేవలు.*
- *10.30 గంటలకు స్వామివారి నిత్య కల్యాణం.*
- *సాయంత్రం 3గంటల నుంచి తిరిగి ఆర్జిత సేవలు.*

● భద్రాచలం రామయ్య

కాటేజీ/సదనం	మొత్తం	ఖాళీలు
కాటేజీలు	26	05
వందగదుల సదనం	62	13
శ్రీరామ సదనం	18	04
టీటీడీ సదనం	26	12
సౌమిత్రి సదనం	30	06

సంప్రదించండి..
దేవస్థానం కేంద్రీయ విచారణ కార్యాలయం : 08743-232467, 7660007671



తెల్లవారుజామున 4.30 నుంచి 5.30 వరకు, ఉదయం 7 గంటల నుంచి 1గంట వరకు, మధ్యాహ్నం 3 నుంచి 8.30 వరకు సర్వదర్శనం.

ప్రత్యేక దర్శనం టిక్కెట్టు ధర ఒకటికి : రూ.20

ఘనంగా 'కృష్ణవేణి' క్రీడోత్సవాలు

ఖమ్మంస్పోర్ట్స్, డిసెంబరు 31: ఖమ్మంనగరంలోని కృష్ణవేణి కళాశాల వార్షిక క్రీడోత్సవాలు ఆదివారం సర్దార్‌పటేల్ స్టేడియంలో ఘనంగ నిర్వహించారు. పోటీలలో సుమారు రెండవేల మంది క్రీడాకారులు పాల్గొని ఉత్సాహంగా పోటీలుపడ్డారు. కేరింతలతో అల్లరిచేశా రు. విద్యార్థులకు కబడ్డీ, క్రికెట్, ఖోఖో, రన్నింగ్, స్కిప్పింగ్, తదితర క్రీడాంశాలు నిర్వహించారు. అంతకుముందు పోటీలను ప్రారంభించడానికి టుటౌన్ సీఐ రాజిరెడ్డి ప్రభుత్వ అధ్యాపకుల అసోసియేషన్ జిల్లా ప్రెసిడెంట్ వాసిరెడ్డి శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోటీలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతు విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా అంతేముఖ్యమని క్రీడలవల్ల జ్ఞాపకశక్తి, ఆత్మవిశ్వాసం పెరిగి, మానసిక ఒత్తిడి తగ్గిస్తాయని తెలిపారు. పోటీల అనంతరం విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కృష్ణవేణి కళాశాల డైరెక్టర్లు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, ఎం. కోటేశ్వరరావు, జగదీష్, ప్రిన్సిపాల్ రాంచందర్‌రావు అధ్యాపకులు, పీఈటీలు పాల్గొన్నారు.



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న సీఐ



ఆట ప్రారంభిస్తున్న కళాశాల డైరెక్టర్ వైవీ



కబడ్డీ ఆడుతున్న విద్యార్థులు



బాలికల కబడ్డీ

వేస్ట్‌ల్యాండ్స్‌లో రాపత్తు సేవ

భద్రాచలం, డిసెంబరు 31: భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రాపత్తు సేవల్లోభాగంగా మూడో రోజైన ఆదివారం ఆలయ సమీపంలోని వేస్ట్‌ల్యాండ్స్ ప్రాంతంలో రాపత్తు సేవ నిర్వహించారు. ఈ సందర్భంగా రామాలయం నుంచి స్వామి వారిని ఊరేగింపుగా తీసుకొచ్చారు. అనంతరం అంబాసత్రంలో అందంగా అలంకరించిన మండపంలో ఆసీనులను చేశారు. ఈసమయంలో అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు.

జిల్లా రైతుకు 'రైతు రత్న' పురస్కారం

ఖమ్మం వ్యవసాయం, డిసెంబర్ 31: రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఏటా ప్రకటిం చే ఉత్తమ రైతు పురస్కారం అవార్డు ఖమ్మం జిల్లా రైతుకు వచ్చింది. ఆదివారం హైదరాబాదులో ఉత్తమ రైతు పురస్కారాన్ని, వ్యవసాయడైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో వేంసూరు మండలం కందుకూరుకి చెందిన గొర్ల సత్యనారాయణరెడ్డికి ఉత్తమరైతు పుర స్కారం ప్రకటించారు. సత్యనారాయణరెడ్డి సేంద్రియ ఎరువులతో వ్యవసాయం చేసినందుకు ఈ అవార్డు వరించిది. అనంతరం మంత్రులు హరీష్‌రావు, పోచారం శ్రీనివాసరెడ్డి, ఈటల రాజేందర్‌ల చేతులమీదుగా సత్యనారాయణ రెడ్డికి పురస్కారం అందజేశారు. అనంతరం వ్యవసాయ అధికారుల సంఘం డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. తెలంగాణ వ్యవసాయ అధికారుల సంఘం రాష్ట్ర చైర్మన్ కృపాకరరెడ్డి, జిల్లా వ్యవసాయ అధికారుల సంఘం కొంగర వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, కోశాధికారి అరుణజ్యోతి, నా యకు లు ఇంటూరి భాస్కర్, సీతా రాంరెడ్డి, అరుణకుమారి, ఏడీఏలు, ఏఓలు పాల్గొన్నారు.



మంత్రి హరీష్‌రావునుంచి ఉత్తమరైతు పురస్కారం స్వీకరిస్తున్న దృశ్యం

'ఆంధ్రజ్యోతి' క్యాలెండర్‌ను ఆవిష్కరించిన మంత్రి తుమ్మల



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ఖమ్మంటౌన్, డిసెంబరు 31: 'ఆంధ్రజ్యోతి' తెలుగు దినపత్రిక నూతన సంవత్సరం (2018) క్యాలెండర్‌ను రాష్ట్ర రోడ్లు భవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం ఖమ్మంలో తన నివాసంలో ఆవిష్కరించారు. ఈసందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతు అనేక విషయాల సమాచారంతో ముద్రించిన ఆంధ్రజ్యోతి క్యాలెండర్ అంటు ప్రజల్లో ఎంతో ఆదరణ ఉందని ప్రశంసించారు. ఈకార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ మువ్వా విజయ్‌బాబు, ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ పిడమర్తి రవి, ఆంధ్రజ్యోతి బ్రాంచ్ మేనేజర్ తాళ్లూరి పుల్లారావు, బ్యూరో ఇన్‌చార్జ్ నలజాల వెంకటరావు, యాడ్ మేనేజర్ మానాప్రగడ రమేష్ పాల్గొన్నారు.

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews



ప్రగతి పథంలో వడివడిగా..

- సర్వతోముఖాభివృద్ధి సాధిస్తున్న భద్రాద్రి జిల్లా
- ఆవిర్భావం తర్వాత పెరిగిన వేగం

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధి వైపు వడివడిగా అడుగులు వేస్తోంది. కొత్త జిల్లాగా ఏర్పాటైన తర్వాత ఈ వేగం మరింతగా పెరిగింది. విస్తీర్ణంలో రాష్ట్రంలోనే అతి పెద్ద జిల్లా అయిన భద్రాద్రి.. పారిశ్రామికంగా, వ్యవసాయపరంగా, రహదారులు, విద్య, వైద్యం, తదితర మౌలిక సదుపాయాల కల్పనలో పురోగతి సాధిస్తోంది. దీనికి పునాదిగా మారిన 2017లో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల వివరాలు చూద్దాం...

- ఆంధ్రజ్యోతి, కొత్తగూడెం

మెరుగైన రహదారులు..

జిల్లాలో ఏడు రెండు వరుసల రహదారుల అభివృద్ధికి రూ.111కోట్లు మంజూరు కాగా, వీటిలో మూడు రహదారుల పనులు పూర్తికాగా, నాలుగు పురోగతిలో ఉన్నాయి. జిల్లాలో 12 వంతెనల నిర్మాణ పనులకుగాను రూ.148కోట్లు కేటాయించారు. ఇందులో ఏడు పనులు పురోగతిలో ఉండగా, నాలుగు పనులు టెండర్ల ప్రక్రియ దశలో ఉన్నాయి. మరొక పనికి అంచనా వేయాల్సి ఉంది. ఏజెన్సీలోని తీవ్రవాద ప్రభావిత ప్రాంతాలలో ఎనిమిది రహదారుల నిర్మాణాలకు రూ.420.38కోట్లు మంజూరు చే శారు. ప్రస్తుతం వీటిలో ఒక పని పురోగతిలో ఉండగా, మిగిలిన పనులు అంచనాలు తయారు చేసే దశలో ఉన్నాయి. ఇక, తిరువూరు నుంచి సారపాక వరకు జాతీయ రహదారి నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయి. సుమారు రూ.700కోట్లు వ్యయంతో ఈ పనులు జరుగుతున్నాయి. ఇదేగాకుండా హైదరాబాద్ నుంచి తొర్రూరు, మహబూబాబాద్ మీదుగా కొత్తగూడెం వరకు జాతీయ రహదారి నిర్మాణానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఇల్లెందు, కాచనపల్లి, గుండాల మీదుగా వరంగల్ జిల్లాకు జాతీయ రహదారిని ప్రతిపాదన చేశారు. మణుగూరు, దామరతోగు, రంగాపురం నుంచి గుండాలకు జాతీయ రహదారిని ప్రతిపాదన చేశారు.

జిల్లాలో విద్యాభివృద్ధి..

జిల్లాలోని 1,038 ప్రాథమిక పాఠశాలలకు 2,181మరుగుదొడ్ల నిర్మాణాలు జరిగాయి. 175 ప్రాథమికోన్నత పాఠశాలలకు 439మరుగుదొడ్లు ఉన్నాయి. 160 జిల్లా పరిషత్ పాఠశాలలకు 1,622మరుగుదొడ్లు నిర్మించారు. జిల్లాలో 106 ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ తరగతుల బోధన జరుగుతుంది. కొత్తగా ఆళ్లపల్లి, అన్నపురెడ్డిపల్లి, కరకగూడెం, భద్రాచలం, బూర్గంపాడులలో కస్తూర్బా పాఠశాలలు ఏర్పాటుచేసి ఇంగ్లీషులో పాఠ్యంశాలు బోధిస్తున్నారు. కేజీ టు పీజీ విద్యలో భాగంగా పాత కొత్తగూడెంలో ఇంగ్లీషు మీడియం పాఠశాలను ఏర్పాటు చేశారు. జిల్లాలో 283 ప్రభుత్వ పాఠశాలల్లో ఇంగ్లీషు మీడియంలో విద్యార్థులకు విద్యాబోధన జరుగుతోంది.

ఉపాధి హామీ పథకం..

ఈ ఏడాదిలో 50లక్షల పని దినాలు లక్ష్యంగా కల్పించి రూ.59.23కోట్లు ఖర్చుచేసి 34లక్షల పని దినాలు పూర్తిచేశారు. తెలంగాణ హరితహారంలో భాగంగా 22.52లక్షల మొక్కలు నాటించారు. స్వచ్ఛ భారత్ మిషన్ గ్రామీణ ద్వారా 205 గ్రామ పంచాయతీల్లో 43,741 వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణానికి ఉపాధి పనుల కింద లింకప్ చేశారు.

విద్యుత్ హబ్‌గా భద్రాద్రి జిల్లా..


ప్రభుత్వం నూతనంగా రూ.5,500కోట్లతో 800మెగావాట్ల సామర్థ్యంగల కేటీపీఎస్ ఏడవ దశ, రూ.7,200కోట్లతో 1080మెగావాట్ల విద్యుత్ సామర్థ్యంగల బీటీపీఎస్ ప్రాజెక్ట్ నిర్మాణాన్ని చేపట్టింది. ఇప్పటికే జిల్లాలో 1720మెగావాట్ల సామర్థ్యంగల విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. ఇవి పూర్తయితే.. సుమారు 3,600మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి చేయనుంది. 7వ దశ పూర్తయితే ప్రస్తుతం కేటీపీఎస్ ఓ అండ్ ఎం కర్మాగారంలో ఉత్పత్తి జరుగుతున్న 720 మెగావాట్ల సామర్థ్యంగల కర్మాగారాన్ని నిలిపివేయనున్నారు. దాని స్థానంలో మరో 800మెగావాట్ల సామర్థ్యంగల ప్రాజెక్ట్‌ను నిర్మించే యోచనలో టీఎస్ జెన్కో యాజమాన్యం ఉంది. దీనికితోడు 12 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ విద్యుత్ ప్లాంట్‌లో పాల్వంచలోని నవభారత్ వద్ద నిర్మించేందుకు టీఎస్ జెన్కో చర్యలు చేపట్టింది.

జిల్లాలో రూ.55.88కోట్లతో 72 పరిశ్రమలు..

జిల్లా విభజన అనంతరం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రూ.55.88కోట్లతో 72 చిన్న తరహా పరిశ్రమలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఇవి పూర్తయితే.. సుమారు 1100మందికి ఉపాధి అవకాశం లభించనుంది. వీటిలో వివిధ దశల్లో 180 అనుమతులు లభించాయి. ఇంకా 30 అనుమతుల కోసం సిద్ధంగా ఉన్నాయి.

జిల్లాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల నిర్మాణాలు :

జిల్లాలోని ఐదు నియోజకవర్గాల్లో మొదటి, రెండవ దశలలో కలిపి 5,963 ఇళ్లు మంజూరయ్యాయి. కొత్తగూడెం నియోజకవర్గం మినహా మిగిలిన నాలుగు నియోజకవర్గాల్లో ఈ గృహ నిర్మాణాలను ఐటీడీఏ ఇంజనీరింగ్ శాఖ చేపట్టింది. నాలుగు నియోజకవర్గాల్లో ఇప్పటి వరకు సుమారు వెయ్యి ఇళ్ల నిర్మాణాలు చేపట్టి గృహాలను కూడా సంబంధిత ప్రజాప్రతినిధులు, మంత్రులచే ప్రారంభోత్సవాలు కూడా జరిగాయి. అయితే కొత్తగూడెం నియోజకవర్గంలో మాత్రం నిర్మాణ దశలోనే ఉన్నాయి.



సీతారామ ఎత్తిపోతల పథకం

ప్రభుత్వం భారీ వ్యయంతో సీతారామ ఎత్తిపోతల పథకాన్ని చేపట్టింది. దుమ్ముగూడెం వద్ద చేపట్టిన ఈ ప్రాజెక్ట్.. రూ.7,926కోట్ల వ్యయంతో భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లోని 9.36లక్షల ఎకరాలకు సాగునీరందజేయనున్నారు. అయితే.. ఈ ఎత్తిపోతల పథక నిర్మాణానికి భూ సేకరణ యుద్ధ ప్రాతిపదికన చేస్తున్నారు. అశ్వాపురంలోని మొండికట్ట, టేకులపల్లి, ములకలపల్లి ప్రాంతాల్లో ట్యాంకుల నిర్మాణాల పనులు యుద్ధ ప్రాతిపదికన జరుగుతున్నాయి. 2018 ఏడాది చివరి నాటికి జిల్లాలో సాగునీరందించేందుకు ప్రభుత్వం కృషిచేస్తోంది.

ప్రాజెక్టుల ఆధునికీకరణ..

చర్ల, దుమ్ముగూడెం మండలాలకు సాగునీరందించే లక్ష్యంతో తాలిపేరు ఆధునీకరణ పనులు చేపట్టారు. ప్రాజెక్ట్ కింద 24,700 ఎకరాలు సాగునీరందుతుంది. ఎడమ కాల్వ 40 కిలోమీటర్ల మేరకు, కుడి కాల్వ 15 కిలోమీటర్ల వరకు లైనింగ్ పూర్తిచేసి స్ట్రక్చర్ పనులు పురోగతిలో ఉన్నాయి. అశ్వారావుపేట మండలం గుమ్మడిపల్లి గ్రామంలోగల పెదవాగు ప్రాజెక్ట్ రూ.40 లక్షల వ్యయంతో మరమ్మతులు చేపట్టారు. పాల్వంచలోని కిన్నెరసాని ప్రాజెక్ట పనుల్లో దాదాపు రూ.3కోట్ల పనులు సాగుతున్నాయి. ఇవి పూర్తయితే మరో వెయ్యి ఎకరాలకు సాగునీరందుతుంది. దీంతో వచ్చే ఖరీఫ్ నాటికే ఈ ప్రాజెక్ట్ నుంచి 10 వేల ఎకరాల సాగునీరు తథ్యం. ములకలపల్లి మండలంలోని మూకమామిడి పనులకు రూ.9కోట్లను కేటాయించారు. చంద్రుగొండ మండలంలోగల వెంగళరావు సాగర్ ప్రాజెక్ట్‌కు మిషన్ కాకతీయ రెండవ దశ పనుల్లో భాగంగా రూ.4కోట్లు కేటాయించారు.



మిషన్ కాకతీయ ద్వారా సాగునీటికి పెద్ద పీట..

మిషన్ కాకతీయ పథకంలో ఇప్పటి వరకు 1, 2, 3 దశల్లో 159 చెరువుల అభివృద్ధి పనులకు రూ.308.58కోట్లు నిధులు ఖర్చుచేయడం జరిగింది. అలాగే మరమ్మతులు, పునరుద్ధరణ ఆధునీకరణ కింద 13,445ఎకరాలను స్థిరీకరించడానికి 31 చెరువులకు రూ.28.39కోట్లు మంజూరు చేయడం జరిగింది. నాల్గవ విడతలో రూ.53కోట్లతో 9 చెరువుల పునరుద్ధరణ పనులకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపారు. ఈ చెరువుల మరమ్మతులు పూర్తయితే జిల్లాలో 4,500 ఎకరాల స్థిరీకరణ జరుగుతుంది. వీటితోపాటు ఆర్ఆర్ఆర్ పథకంలో చింతల చెరువు, జోగారావు చెరువుల మరమ్మతులకు రూ.25కోట్లను కేటాయించారు.

గ్రామీణ ప్రాంతాల్లో మరుగుదొడ్ల పరిస్థితి..

జిల్లాలో ఇప్పటి వరకు వివిధ పథకాలలో నిర్మించిన మరుగుదొడ్ల వివరాలు. నిర్మల్ అభియాన్ పథకం కింద 15,045, ఎస్ఆర్ఈజీఎస్ పథకం కింద 8,891, ఐఏవై, హడ్కో పథకం కింద 1,845, ఎస్‌బీఎం ద్వారా 12,123 మొత్తం మరుగుదొడ్లు 37,904నిర్మించారు. ఎస్‌బీఎం ద్వారా మంజూరైన మరుగుదొడ్లు 89,111కాగా, ప్రారంభ దశలో ఉన్నవి 36,323, పురోగతిలో ఉన్నవి 39,141, పూర్తయిన మరుగుదొడ్లు 13,648. ఇంకా మంజూరు కావలసినవి 5,194. తొలి విడత రూ.6వేలు చెల్లించనవి 7,530, చెల్లింపులు కానివి 25,351. మొత్తం జిల్లాలో మరుగుదొడ్ల నిర్మాణానికి నిధులు రూ.1,196.97లక్షలు మంజూరు కాగా, వీటిలో మరుగుదొడ్లు పూర్తిచేసిన వాటికి చెల్లించిన బిల్లులు రూ.476.87లక్షలు జిల్లాలో 23మండలాల్లో 205 గ్రామ పంచాయతీల్లో మొత్తం గృహాలు 2,11,122గృహాలున్నాయి. వీటిలో మరుగుదొడ్లు లేనివి 94,305, మరుగుదొడ్లు కలిగిన ఇళ్ల సంఖ్య 1,16,817 ఉన్నాయి.



పాలనలో మరిన్ని సంస్కరణలు: కలెక్టర్ లోకేష్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-ఖమ్మం) జిల్లాలో అన్నిశాఖలను సమన్వయంచేస్తూ పాలనపరంగా మరిన్ని సంస్కరణలతో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వేగవంతం చేస్తామని కలెక్టర్ లోకేష్‌కుమార్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. 2018 అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పూర్తిస్థాయిలో అమలుచేసి, జిల్లా అభివృద్ధిని మరోమెట్టు ఎక్కించేందుకు ప్రయత్నిస్తామని ఆయన తెలిపారు. జిల్లాలో ఇప్పటికే అభివృద్ధి కార్యక్రమాలు వేగవంతంగా జరుగుతున్నాయని, భూరికార్డుల ప్రక్షాళన పూర్తయిందని, మిషన్‌భగీరథ ద్వారా తాగునీరు అందించబోతున్నామని అన్నారు.



కొత్త ఏడాదిలో అభివృద్ధి పరుగు

- ఉమ్మడి జిల్లాలో ఇరిగేషన్, రోడ్ల పనులు వేగవంతం
- 'ఆంధ్రజ్యోతి'తో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-ఖమ్మం) కొత్త సంవత్సరంలో ఉమ్మడి జిల్లా అభివృద్ధి సంక్షేమంలో మరింత వేగవంతంగా ముందుకుసాగనుందని రోడ్లుభవనాలశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు పేర్కొన్నారు. నూతన సంవత్సరం సందర్భగా మంత్రి 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు. జిల్లాలో సాగునీరు, తాగునీరుతోపాటు విద్యుత్ ప్రాజెక్టులు వేగవంతంగా పూర్తిచేయడం జరుగుతుందని, జాతీయ, రాష్ట్రీయ రహదారులను కూడా నిర్ణీతగడువులోగా పూర్తిచేస్తామని మంత్రి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో రైతుల అవస్థలు, ఆత్మహత్యలు చూసిన కేసీఆర్.. రాష్ట్రం ఏర్పడిన తర్వాత 9గంటలు విద్యుత్ ఇచ్చారని, ఇప్పుడు 24గంటల విద్యుత్ అమలుచేయడానికి సిద్ధమయ్యారని అన్నారు. రైతులు ఆటోమేటిక్‌స్టార్టర్ల తొలిగించి సెల్‌ఫోన్‌తో ఆపరేట్‌చేసే నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన స్టార్టర్లను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఈ ఏడాది ఉమ్మడి ఖమ్మంజిల్లాలో రూ.7వేల కోట్లతో 1080 మెగావాట్లవిద్యుత్ ఉత్పత్తికి నిర్మిస్తున్న భద్రాద్రి వపర్‌ప్లాంట్, రూ.5290కోట్లతో 800మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి పాల్వంచలోని కేటీపీఎస్ 7వ దశలో పనులు సాగుతున్నాయన్నారు. ఇవి పూర్తయితే రాష్ట్రంలో విద్యుత్ వెలుగులు నింపనున్నాయని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా జిల్లాలో పాలేరు, వైరాకు ట్రయల్‌రన్ పూర్తయిందని, త్వరలో గోదావరి ప్రాజెక్టుకు ట్రయల్‌రన్ పూర్తవుతుందని, ఉగాదినాటికే ఇంటింటికీ నల్లాలు ఏర్పాటు చేసి తాగునీరు అందించబోతున్నామని అన్నారు. ఉమ్మడి జిల్లాలో 6.74లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు రూ.7926 కోట్లతో నిర్మిస్తున్న సీతారామ ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు కూడా వేగవంతంగా నిర్వహిస్తామని తెలిపారు. 2018లో సీతారామ ప్రాజెక్టుకు ఒక స్వరూపం రానుందని అన్నారు. అలాగే ఉమ్మడిజిల్లాలో చేపట్టనున్న ఖమ్మం-సూర్యాపేట, ఖమ్మం-అశ్వరావుపేట, కొదాడ- కురవి, కొత్తగూడెం-ఇల్లెందు మీదుగా హైదరబాద్‌కు నిర్మించే జాతీయ రహదారులు పనులు ప్రారంభంకానున్నాయని తెలిపారు. భద్రాచలాన్ని పుణ్యక్షేత్రంగా మరింత అభివృద్ధి చేస్తామని మంత్రి తెలిపారు. జిల్లాలో ప్రభుత్వం తరపున చేపట్టే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఎప్పటికప్పుడు సమీక్షలతో ముందుకు తీసుకెళ్లి అభివృద్ధిలో భద్రాద్రి, కొత్తగూడెంజిల్లాలు నెంబర్‌వన్ గా ఉండేలా చర్యలు తీసుకుంటానని తుమ్మల అన్నారు.

హ్యాపీ న్యూ ఇయర్

- జిల్లా ప్రజలకు మంత్రి తుమ్మల, ప్రముఖుల శుభాకాంక్షలు

ఖమ్మం కలెక్టరేట్: జిల్లా ప్రజలకు రాష్ట్ర రోడ్లుభవనాలశాఖ మంత్రి తుమ్మలనాగేశ్వరరావు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు కొత్త సంవత్సరం ఆనందపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు. గతేడాది జిల్లా అభివృద్ధికి సహకరించిన అధికారులకు, అన్ని వర్గాల ప్రజలకు ఆయన శుభాకాంక్షలు చెబుతూనే కొత్తసంవత్సరంలోనూ అదే ఒరవడిని కొనసాగించాలని ఆకాంక్షించారు. ప్రభుత్వం అమలుచేస్తున్న అన్ని పథకాలను విజయవంతంగా నిర్వహించి ప్రజలకు ప్రయోజనం చేకూరే విధంగా పనిచేయాలని ఆయన కోరారు. మంత్రితోపాటు, టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లు భట్టి విక్రమార్క, జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ గడిపల్లి కవిత, సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్, రాజ్యసభ సభ్యురాలు రేణుకాచౌదరి, ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యులు నామానాగేశ్వరరావు, టీడీపీ జిల్లా పార్టీ అధ్యక్షుడు తుళ్లూరి బ్రహ్మయ్య, జిల్లా కలెక్టర్ డీ ఎస్ లోకేష్‌కుమార్,జేసీ టి.వినయ్‌కృష్ణారెడ్డి, శుభాకాంక్షలు తెలిపారు.

ఉగాది నాటికి.. ప్రతీ ఇంటికి తాగునీరు

వైరా, డిసెంబరు 31: మొదట ప్రకటించిన సమయం కంటే ఒక ఏడాది ముందుగా ఉగాది నాటికే ఇరు జిల్లాల్లోని ప్రతి ఇంటికీ మిషన్ భగీరథ తాగునీరు సరఫరా చేస్తామని ఆర్అండ్‌బీశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు స్పష్టం చేశారు. ఖమ్మంజిల్లా వైరా రిజర్వాయర్ వద్ద ఆదివారం మిషన్ భగీరథ ట్రయల్‌రన్‌ను మంత్రి ప్రారంభించారు. విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. ట్రయల్‌రన్ విజయవంతం కావటం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రంలోనే తొలిగా ఖమ్మం జిల్లాలోని పాలేరు, వైరా మిషన్ భగీరథ ట్రయల్‌రన్‌లను విజయవంతంగా నిర్వహించామన్నారు. త్వరలో గోదావరి నుంచి మిషన్ భగీరథ ట్రయల్‌రన్ నిర్వహిస్తామని ప్రకటించారు. మొదట 2019 ఉగాది నాటికి ఇంటింటికి తాగునీరిస్తామని ప్రకటించామని, అయితే.. ఇప్పుడు ఒక ఏడాది ముందుగానే 2018 ఉగాది నాటికి ఇంటింటికీ తాగునీరిస్తామని స్పష్టం చేశారు. ఈ ఘనత భీష్మ ప్రతిజ్ఞ చేసిన సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో 32లక్షల మందికి తాగునీరు సరఫరా చేస్తామని చెప్పారు. పాలేరు భగీరథ నుంచి రెండు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలోని ఏడు మండలాలకు చెందిన 376గ్రామాలకు, ఒక పట్టణానికి తాగునీరిస్తామన్నారు. దీన్ని రూ.578కోట్లతో నిర్మించామన్నారు. వైరా నుంచి 11మండలాల్లోని 462గ్రామాలకు, ఒక మునిసిపాలిటీకి నీరిస్తామన్నారు. రూ.730కోట్లతో దీన్ని నిర్మిస్తున్నామని చెప్పారు. గోదావరి భగీరథ నుంచి 22మండలాల్లోని 1826గ్రామాలకు, ఐదు మునిసిపాలిటీలకు నీరు సరఫరా చేస్తామన్నారు. రూ.2,250కోట్లతో నిర్మిస్తున్నామని వివరించారు. జనవరిలో సంక్రాంతి నాటికి అవసరమైతే నెలచివరి వరకు గ్రామగ్రామానికి నీరు అందించి ఉగాది నాటికి ఇంటింటికీ తాగునీరు సరఫరా చేస్తామని స్పష్టం చేశారు. పైపులైన్ల లీకేజీలు, ఇతర సమస్యలన్నింటినీ ఈ నాలుగు నెలల కాలంలో పరిష్కరిస్తామని చెప్పారు. అంతకముందు వైరాలోని శాంతినగర్ వద్ద మంత్రి తుమ్మలకు ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ ద్విచక్రవాహనాల ర్యాలీతో స్వాగతం పలికారు. అక్కడి నుంచి ద్విచక్రవాహనంపై మూడుకిలోమీటర్లు ర్యాలీగా మంత్రి తుమ్మల రిజర్వాయర్ వద్ద మిషన్ భగీరథ ప్రాంతానికి చేరుకున్నారు. వైరాలో షాదీఖానా నిర్మించాలని ముస్లింలు మంత్రికి విజ్ఞప్తి చేశారు. పాలేరు నుంచి వైరాకు సాగర్‌జలాలు విడుదల చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్‌పర్సన్ గడిపల్లి కవిత, డీసీసీబీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, జడ్పీటీసీ బొర్రా ఉమాదేవి, వైరా సర్పంచ్ బాణోతు వాలీ, భగీరథ ఎస్ఈ సుభాష్‌నందన్‌రెడ్డి, డీఈఈ నవీన్‌కుమార్, ఏఈఈలు సత్యసాయి, ఐబీ ఈఈ నరసింహారావు, డీఈఈ పి.శ్రీనివాస్, వైరా మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాణోతు నర్సింహారావు, ఆత్మ ఛైర్మన్ బోడపోతుల వెంకటేశ్వరరావు, వైరా తహసీల్దార్ కోట రవికుమార్, ఎంపీడీవో మల్లీశ్వరి, జడ్పీ అధికారిణి డి.శిరీష, వైస్‌ఎంపీపీ తన్నీరు జ్యోతి, రైతుసమన్వయ సమితి జిల్లా సభ్యులు మచ్చా నర్సింహారావు, గుత్తా వెంకటేశ్వరరావు, వైరా, కొణిజర్ల కన్వీనర్లు కస్తాల నాగకోటేశ్వరరావు, దొడ్డపనేని రామారావు, టీఆర్ఎస్ నాయకులు మచ్చా వెంకటేశ్వరరావు, కట్టా కృష్ణార్జున్‌రావు, వనమా విశ్వేశ్వరరావు, ఇరుపార్శపు భాస్కర్‌రావు, తన్నీరు నాగేశ్వరరావు, శ్రీరామనేని విజయ్‌భాస్కర్, మొరంపూడి ప్రసాదరావు, వల్లభి శ్రీను, దగ్గుపాటి సత్యనారాయణ, పగడవరపు వీరభద్రం, పూర్ణచంద్రరావు, సర్పంచ్‌లు రుణాకర్‌రావు, వెంకటేశ్వర్లు, వాసు పాల్గొన్నారు.



వైరా రిజర్వాయర్ వద్ద మిషన్ భగీరథ మోటార్లు



తుమ్మలను సన్మానిస్తున్న ముస్లింలు



ర్యాలీలో బైక్ నడుపుతున్న మంత్రి తుమ్మల

టార్గెట్-2018



- ఎన్నికల సంవత్సరంగా నిలవనున్న న్యూ ఇయర్
- కీలకం కానున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు
- పార్టీలకు పరీక్షా సమయంగా కొత్తఏడాది

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-ఖమ్మం) మరో ఏడాదిలో అటు లోక్‌సభ, ఇటు అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. దీంతో.. 2018నూతన సంవత్సరం రాజకీయ పార్టీలకు కీలక సమయంగా మారనుంది. మరోవైపు కొత్త ఏడాదిలో స్థానిక సంస్థల ఎన్నికలు రాబోతున్నాయి. వీటన్నింటిపై అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ప్రభావం ఘననీయంగా ఉండనుంది. జిల్లాలో ఇప్పటికే సుమారు రూ.30వేల కోట్లతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నడుస్తున్నాయి. 2018లో ఈ అభివృద్ధి పనులను మరింత వేగంగా ముందుకు తీసుకెళ్లేందుకు జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పక్కా ప్రణాళికతో వ్యూహరచన చేస్తున్నారు. జిల్లాలో చేపట్టే జాతీయ, రాష్ట్రీయ రహదారుల పనులను వేగంగా పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నారు.

కొనసాగుతున్న పనులు..

సూర్యాపేట-అశ్వారావుపేట వయా ఖమ్మం జాతీయ రహదారి పనులు, కోదాడ-వరంగల్, కోదాడ-కురవితోపాటు ఇల్లెందుమీదుగా కొత్తగూడెం నుంచి హైదరాబాద్ వెళ్లే రహదారి పనులు త్వరగా ప్రారంభిస్తే ఈఏడాది పూర్తయ్యే అవకాశం ఉంది. ఖమ్మం-సూర్యాపేట వరకు ట్రాఫిక్ అధికంగా ఉండడం వల్ల అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇక జిల్లాలో 6.74లక్షల ఎకరాలకు సాగునీరు అందించే సీతారామ ఎత్తిపోతల పథకం పనులు ఇంకా ప్రారంభ దశలోనే ఉన్నాయి. సీతారామ ఎత్తిపోతల పథకం రెండు జిల్లాలకు కీలకం. మరోవైపు జిల్లాలో ఇతర సాగునీటి అవసరాలు తీర్చేందుకు కొత్త ప్రాజెక్టుల ఏర్పాటు, పలు నదులపై చెక్‌డ్యాంల నిర్మాణం చేపడితేనే.. సాగునీటి సమస్య తీరనుంది. రాష్ట్రానికి విద్యుత్ వెలుగులు అందిచేందుకు రూ.7వేల కోట్లతో 1080మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యంగా నిర్మిస్తున్న భద్రాద్రి పవర్ ప్లాంట్‌తోపాటు, పాల్వంచలోని కేటీపీఎస్ 7వదశలో రూ.5,290కోట్లతో నిర్మిస్తున్న 800మెగావాట్ల ప్లాంట్ పనులు ఈ ఏడాది పూర్తయితే.. విద్యుత్ కొరత తీరనుంది. భద్రాచలాన్ని పవిత్ర పుణ్యక్షేత్రంగా అభివృద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ చేశారు. సుమారు వంద నుంచి 2వందల కోట్లతో నిర్మించే మాస్టర్‌ప్లాన్ పూర్తయితే.. పుణ్యక్షేత్రం మరింత అభివృద్ధి కానుంది. ఇక, జిల్లాలో పత్తి, మిర్చి వంటి వాణిజ్యపంటలు ఆహారపంటలు, నూనెగింజల ఉత్పత్తి పుష్కలంగా అవుతున్నా.. అనుబంధ పరిశ్రమలు లేవు. సత్తుపల్లి సమీపంలో ఫుడ్‌పార్కు ఏర్పాటుచేయాలని స్థలం సేకరించినా.. అది ఇంకా నిర్మాణానికి నోచుకోలేదు. వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు జిల్లాలో ఏర్పాటుచేస్తే పారిశ్రామికంగా కొంత పురోగతి ఉంటుంది. అలాగే ఖమ్మంలో యూనివర్శిటీ ఏర్పాటుచేయాలనే డిమాండ్ చాలా కాలంగా ఉంది. యూనివర్సిటీ ఏర్పాటుచేస్తే ఖమ్మం విద్యారంగం అభివృద్ధి కానుంది. కొవ్వూరు- కొత్తగూడెం రైలు మార్గం కూడా 2018లో నిర్మాణానికి నోచుకుంటే.. రైల్వే పరంగా రెండుజిల్లాలు మరింత అభివృద్ధి సాధించనున్నాయి. ఇందుకోసం ప్రభుత్వం శరవేగంగా చర్యలు చేపట్టాల్సి ఉంటుంది.

ఎన్నికల సంవత్సరం..

ప్రభుత్వం తొలుత పంచాయతీ ఎన్నికలు, ఆ తర్వాత సహకార, మునిసిపల్ ఎన్నికలు, తదనంతరం మండల, జిల్లాపరిషత్‌లకు ఎన్నికలు నిర్వహించే అవకాశం ఉంది. ఈ ఎన్నికలు పార్టీలకు పరీక్షగా నిలవనున్నాయి. 2019లో జరిగే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని జిల్లా రాజకీయపక్షాలు తమ కార్యక్రమాలను రూపొందించుకునే అవకాశం ఉంది.

(Dwaraka) https://t.me/telugudailynews

Define population and community

Jr. Inter Botany



Y.Somaprasad Reddy
Senior Faculty

CHAPTER-13

ECOLOGICAL ADAPTATIONS, SUCCESSION AND ECOLOGICAL SERVICES

VERY SHORT ANSWER TYPE QUESTIONS [2 MARKS]

1. **Climax stage is achieved quickly in secondary succession as compared to primary succession. Why ?**

Ans. Some soil or sediment is present in secondary succession.

2. **Among bryophytes, lichens and ferns which one is a pioneer species in a xeric succession ?**

Ans. Lichens are pioneer species.

3. **Give any two examples of xerarch succession.**

Ans. Newly cooled larva, bare rock, desert.

4. **Name the type of land plants that can tolerate the salinities of the sea.**

Ans. Halophytes Ex: Rhizophora, Avicenia

5. **Define heliophytes and sciophytes. Name a plant from your locality that is either heliophyte or sciophyte.**

Ans. Plants which grow in direct sunlight are called heliophytes Ex : Tridax, grass Plants which grow in shady places are called sciophytes Ex : Ferns, Mosses

6. **Define population and community.**

Ans. Population : It is a group of similar individuals belonging to the same species found in an area.
Community : It is an assemblage of all the populations (belonging to different species) occurring in an area.

7. **Define communities. Who classified plant communities into hydrophytes, mesophytes and xerophytes ?**

Ans. 1. Community : An assemblage of all populations (belonging to different species) occurring in an area is called community.
2. Warming classified palnt communities into hydrophytes, mesophytes and xerophytes.

8. **Hydrophytes show reduced xylem. Why ?**

Ans. In hydrophytes, the absorption of water takes place through all over the surface of the plant body. So xylem is reduced.

SHORT ANSWER TYPE QUESTIONS [4 MARKS]

1. **What are hydrophytes? Briefly discuss the different kinds of hydrophytes with examples ?**

Ans. Plant growing in water or in very wet conditions are called hydrophytes.
Hydrophytes are 5 types based on the way of developing in water.
1. Free floating hydrophytes : They float freely on water. They have no contact with soil. Ex : Pistia, Lemna, Salvinia.
2. Rooted hydrophytes with floating leaves : Roots of these plants are fixed in mud. Leaves have long petioles and float on water surface. Ex : Nelumbo, Nymphaea and Victoria regia.
3. Submerged suepended hydrophytes : These are not rooted. But they are completely submerged and suspended in water. Ex : Hydrilla, and Utricularia
4. Submerged rooted hydrophytes : They are rooted at the bottom of the pond and remain submerged in water. Ex : Vallisneria
5. Amphibious plants : They live partly in air and partly in water. Ex : , Limnophila, Sagittaria and Typha

2. **Enumerate the morphological adaptations of hydrophytes.**

Ans. Morphological adaptations in hydrophytes :
1) Roots may be absent or poorty developed.
2) In some plants submerged leaves compensate for roots.
3) Root caps are usually absent. However in some amphibious plants which grow in mud, roots are well developed with distinct root caps.
4) In some plants, root caps are replaced by root pockets.
5) Roots, if present, are generally fibrous, adventitious, reduced in length, unbranched or poorly branched.
6) Stem is long, slender and flexible.
7) Leaves are thin, and either long and ribbon - shaped or long and linear or finely dissected.
8) Floating leaves are large and flat with their upper surfaces coated with tax.

3. **List out the anatomical adaptations of hydrophytes.**

Ans. Anatomical Adaptations :
1) Cuticle is totally absent in the submerged parts of the plants. It may be present as very fine film on the surface of parts that are exposed to atmosphere.
2) Thin walled epidermal cells help in absorption and assimilation by having chloroplasts.
3) Stomata are totally absent in submerged forms or non - functioinal as in Potamogeton.
4) The floating leaves of Nelumbo possess stomata only on the upper surface (epistomatous).
5) Mechanical tissues like collenchyma and sclerenchyma are absent, because the plants are not exposed to stress and strain.
6) Water is absorbed through all over the surface of plant body, so the xylem is poorly developed. But phloem is relatively better developed.
7) Aerenchyma present in all parts of all hydrophytes, provides buoyancy.

4. **Write a brief account on classification of xerophytes.**

Ans. Plants growing in water deficient or physiologically dry habitats are called xerophytes.
Xerophytes are 3 types based on their morphology, physiology and life cycle pattern.
1. Ephemerals : These are annuals which complete their life cycle within 6 - 8 weeks. They are also called drought evaders or drought escapers. Ex : Tribulus
2. Succulents : These are drought avoiding plants. They absorb large amounts of water during rainy season and in their parts in the form of mucilage. Those parts become fleshy and succulent. Stored water is used during dry periods.
Eg : (a) Root succulents - Asparagus;
(b) Stem succulents - Opuntia;
(c) Leaf succulents - Bryophyllum, Aloe
3. Non succulents - These are true xerophytes. These are perennial and withstand prolonged period of drought. Eg : Casuarina, Nerium.

5. **Enumerate the morphological adaptations of xerophytes.**

Ans. Morphological adaptations in xerophytes :
1) Roots are long with extensive branching spread over wide areas.
2) Root hairs and root caps are very well developed.
3) Stems are usually covered by hairs and or waxy coatings.
4) Stems are stunted, woody, hard and covered with thick bark.
5) Leaves are very much reduced, small, scale like and some times modified into spines to reduce the rate of transpiration.

6. **Give in detail the anatomical adaptations shown by xerophytes.**

Ans. Anatomical adaptations :
1) Epidermis is covered by thick cuticle to reduce transpiration.
2) Epidermal cells are thick walled and may have silica crystals.
3) Multilayered (multiple) epidermis is present as leaves of Nerium.
4) Leaves and stem of Calotropis consists of waxy coating.
5) Stomata are generally confined to lower epidermis of leaves (hypostomatous) and present in pits (sunken stomata) linked with hairs. Eg : Nerium.
6) Mesophyll in leaves is very well differentiated into palisade and spongy parenchyma.
7) Mechanical tissues are very well developed.
8) Vascular tissues are very well developed.

Scholarship Alert

Lok Sabha Research Fellowships 2018-19

Category: National
Description: To enthuse researchers with the opportunity to undertake research of high standards on parliamentary themes, Lok Sabha Secretariat is offering fellowships for two-years in the same.
Eligibility: The applying candidate should not be less than 25 years and not more than 70 years of age on the last date of application, with post- graduation degree in any social science discipline with outstanding research publications and academic record in any discipline related to parliamentary studies or expert in his or her area of interest.
Prizes & Rewards:INR 10L will be given for writing books and contingency grant of INR 50K for purchase of journals, books, stationaries, travel and other relate expenses. The grant will be given in installments upon satisfactory progress of the project.
Last Date to Apply: January 10, 2018
Application: Applications can be sent online as well as via post to The Director, Lok Sabha Secretariat, Room No. F-121, Parliamentary Library Building, New Delhi-110001.
Short Source URL: http://www.b4s.in/AJ/LSR3

Vel Tech Mahatma Gandhi National Merit Scholarship 2018

Category: National
Description: Students planning to pursue their higher education after class 12who are meritorious and have proven their caliber with academic excellence are invited under this scholarship to avail financial assistance for hassle-free continuation of their studies. The candidate will have to appear in the VTUEEE examination.
Eligibility: Students having cleared class 12 or appearing for the same in the coming examination of 2018 can apply for this scholarship.
Prizes & Rewards: Toppers of PCM and BPC will get 100% tuition fee waiver. Students who secure more than 95% will get 75% waiver in tuition fee, 90-94.9% scorers will get 50% waiver in tuition fee, 80- 89.9% will be given 25% scholarship towards their tuition fee and the ones who score between 70- 79.9% will be eligible for 10% off on tuition fee. Top rank holders will get varying tuition fee waiver based on their position in VTUEEExamination.
Last Date to Apply: January 15, 2018
Application: Application can be submitted online.
Short Source URL: http://www.b4s.in/AJ/VTM1

Humanities and Social Sciences Scholarship, IIT Gandhinagar 2018



Category: National
Description: Indian Institute of Technology, Gandhinagar is accepting applications for scholarships for M.A. in Humanities and Social Sciences. This is offered to provide critical ability to approach the world and its challenges.
Eligibility: Candidate holding graduation degree or waiting for their results of final year from any discipline, but secure 55% or equivalent in GPA or CPI in graduation to be eligible for this scholarship.
Prizes & Rewards: Candidates securing a seat will receive INR 5000 p.m., travel grant of up to INR 60K and hostel accommodation on sharing basis. Candidates belonging to reservation category can also apply based on the guidelines of UGC or Supreme Court of India.
Last Date to Apply: January 15, 2018
Application: Applications can be made online only.
Short Source URL: http://www.b4s.in/AJ/HAS3

Courtesy: www.buddy4study.com

ఏపీడీ ఇందుమతికి ఉద్యోగోన్నతి



ఉద్యోగోన్నతి పొందిన ఇందుమతి

ఖమ్మంసంక్షేమవిభాగం, డిసెంబరు 31: గతఏడాదిగా జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ (డీఆర్డీఏ)లో అదనపు ప్రాజెక్ట డైరెక్టర్‌గా పనిచేస్తున్న ఇందుమతికి సొంతశాఖలో ఉద్యోగోన్నతి కల్పిస్తూ.. చేనేత, జౌళిశాఖ అధ్వర్యంలో అదివారం ఆదేశాలు వచ్చాయి. ఈ మేరకు ఆ శాఖ కమిషనర్ శైలజారామయ్యార్ ఉత్తర్వులిచ్చారు.

● 1995 'గ్రూప్-2'ద్వారా చేనేత, జౌళిశాఖలో ఉద్యోగ బాధ్యతలు స్వీకరించిన ఆమె.. కరీంనగర్, వరంగల్, సిరిసిల్ల, భూపాలపల్లి జిల్లాలో బాధ్యతలు నిర్వహించారు. ఏపీడీగా మధిర ఎన్నికలఅధికారిగా బాధ్యతలు చేపట్టారు. సొంతశాఖలో ప్రస్తుతం సహాయసంచాలకురాలి హోదాలో పనిచేస్తున్న ఇందుమతి.. ఉద్యోగోన్నతి రావటంతో డిప్యూటీడైరెక్టర్ హోదా కలిగింది. డీఆర్‌డీఏ, డ్వామాఅధికారులు, ఉద్యోగులు ఇందుమతిని అభినందించారు.

ఖమ్మంలో టీఆర్ఎస్ భవన్

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి-ఖమ్మం)

దశాబ్దం తర్వాత ఖమ్మంలో టీఆర్ఎస్ జిల్లా నూతన కార్యాలయభవనం నిర్మితమైంది. 2004లో పార్టీఆవిర్భవించిన తర్వాత ఇప్పటివరకు అద్దెభవనాల్లోనే కార్యాలయం నడిచింది. ఖమ్మం ఎన్నెస్పీ రోడ్డులో కొత్తగా నిర్మించిన పార్టీ జిల్లా కార్యాలయభవనాన్ని రోడ్లు, భవనాలశాఖమంత్రి తుమ్మల నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించనున్నారు. హైదరాబాద్ తర్వాత తెలంగాణలో ఇది తొలి శాశ్వత పార్టీ కార్యాలయం భవనాన్ని ఖమ్మంలో నిర్మించారు. 2016 ఏప్రిల్ 27న ముఖ్యమంత్రి కేసీఆర్.. పార్టీ జిల్లా కార్యాలయభవనానికి శంకుస్థాపన చేశారు. మూడు వేల చదరపుగజాల స్థలంలో అధునాతన వసతులతో ఈ భవనాన్ని నిర్మించారు. మంత్రి తుమ్మల ప్రత్యేక చొరవతీసుకుని కార్యాలయ భవనాన్ని నిర్మింపచేశారు. జిల్లా పార్టీశ్రేణులతో సమావేశానికి హాలు, మంత్రి చాంబర్, కంప్యూటర్‌గది, విజిటర్స్‌హాల్, పార్టీ జిల్లాఇన్‌చార్జ్‌గదిని ఈ భవనంలో నిర్మించారు. రాత్రి వేళ ఎల్ఈడీ గులాబీలైట్ల ఫోకస్‌తో కళకళలాడేలా ఈ భవనం సిద్ధమైంది. కార్యాలయ ప్రారంభానికి సోమవారం మంత్రి తుమ్మలతో పాటు పార్టీజిల్లానేతలు, ప్రజాప్రతినిధులు హాజరుకానున్నారు.

8 నేడు ప్రారంభించనున్న మంత్రి తుమ్మల



గులాబీ లైటింగ్‌తో కళకళలాడుతున్న పార్టీ జిల్లా కొత్త కార్యాలయ భవనం

న్యాయవాద సొసైటీ ఎన్నికల ప్రచారంలో అభ్యర్థులు

ఖమ్మంలీగల్, డిసెంబరు 31: ఈ నెల అయిదోతేదీన జరిగే న్యాయవాదసంక్షేమ సొసైటీ ఎన్నికలు సమీపిస్తుండడతో పోటీలోఉన్న డైరెక్టర్లు ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఓట్లను తమకు అనుకూలంగా వేయించుకోవడంతోపాటు ప్రత్యర్థులకు ఓట్లుతక్కువ వచ్చేలా వ్యూహారచనలకు పదునుపెట్టారు. అధ్యక్షపీఠంపై కన్నేసిన డైరెక్టర్లు తమకు అనుకూలురైన డైరెక్టర్లను గెలిపంచడానికి తెరవెనుక మంతనాలు ప్రారంభించారు. రకరకాలఎత్తుగడలతో పోటీలోని అభ్యర్థులు ముందుకుపోతున్నారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ఎవరుకు వారు గెలుపుకోసం తీవ్రంగా కృషి చేస్తున్నారు. న్యాయవాదసంఘ ఎన్నికలకంటే కూడా ఈ ఎన్నికలు రసవత్తరంగా మారాయి. సొసైటీలోని సభ్యులు మాత్రం నిజాయితీతో సొసైటీ అభివృద్ధికోసం పనిచేసేవారిని గెలిపించుకుంటే బాగుంటుందని, పదవులకోసం కాకుండా సొసైటీని అభివృద్ధి చేసేవారిని గెలిపించుకోవాలని అభిప్రాయపడుతున్నారు. డైరెక్టర్ పదవులకు పోటీచేసేవారు కొందరు రకరకాలుగా ఓట్ల కోసం ప్రయత్నాలు మొదలుపెట్టారు. మహిళా డైరెక్టర్లు కూడా ప్రచారంలో దూసుకుపోతున్నారు.

సాహిత్య ఐక్యత హర్షణీయం: జిల్లా రచయితలు



ఖమ్మంలో సాహితీ కార్యక్రమంలో పాల్గొన్న కవులు

ఖమ్మంఅర్బన్, డిసెంబరు 31: సాహిత్యఐక్యత సాధించే దిశగా నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం హర్షణీయమని పలువురు ప్రముఖసాహితీవేత్తలు, కవులు, రచయితలు అభిప్రాయం వ్యక్తం చేశారు. 'సాహితీ గుమ్మం' పేరుతో బీవీకే గ్రంథాలయంలో ఆదివారం నిర్వహించిన సాహితీ కార్యక్రమంలో తెలంగాణ సాహితీ రాష్ట్ర కార్యదర్శి కె.ఆనందచారి, ప్రముఖ కవి, జర్నలిస్ట్ ప్రసేన్, ప్రముఖ సాహితీవేత్తలు సాధనాల వెంకటస్వామి నాయుడు, జ్వలిత, కథారచయిత్రి సమ్మెట ఉమాదేవి, భువనవిజయం సాహిత్యసంస్థ వ్యవస్థాపకుడు వంకాయలపాటి చంద్రశేఖర్, రమణ, ఆంజనేయులు తమ అభిప్రాయం వ్యక్తంచేశారు. సాహితీగుమ్మం ద్వారా సాహిత్యవ్యాప్తికి కృషి జరగాలన్నారు. కవులు, రచయితలు తమసృజనతో సరిపెట్టుకోకుండా ఎప్పటికప్పుడు ప్రతిభను మెరుగుపరుచుకోవాలన్నారు. సాహితీ గుమ్మంలో వర్ధమానకవుల రచనలపై విశ్లేషణజరగటంతోపాటు సాహిత్యంలో వస్తోన్న ఆధునికపోకడలను అధ్యయనం చేయగలగాలన్నారు. వర్ధమానకవులను ప్రోత్సహించేలా కార్యక్రమాలను రూపొందిచుకోవాల్సి ఉందన్నారు. ప్రతీసారి ఓ కవి ఇంట్లో సాహిత్యకార్యక్రమం నిర్వహించాలన్న ఆలోచన హర్షణీయమన్నారు. గజల్‌కవి కన్నెగంటి వెంకటయ్య తన గజల్ వినిపించారు. గాయకుడు మేడగాని శేషగిరి కొత్తసంవత్సరాన్ని స్వాగతిస్తూ.. గీతం ఆలపించారు. తెలంగాణసాహితీ జిల్లా కార్యదర్శి రౌతురవి, సాహితీగుమ్మం బాధ్యులు కపిల రాంకుమార్, కంచర్ల శ్రీనివాస్, కవులు అమ్మఒడి బాబు, కుతుబుద్దీన్, రాణాప్రతాప్, ఉరిమళ్ల సునంద, తోట సుభాషిణి, ఫణిమాధవి, గ్రద్దపాటి శ్రీనివాస్, నిర్గున్, నామా పురుషోత్తం, దాసరోజు శ్రీనివాస్ పాల్గొన్నారు.






















(Dwaraka) https://t.me/telugudailynews

మధిర

వార్డుల్లో సమస్యల పరిష్కారానికి కృషిచేస్తా: చైర్‌పర్సన్

మధిర రూరల్, డిసెంబరు 31: మధిర నగరపంచాయతీలో స్వచ్ఛ సర్వేక్షణ్‌లో భాగంగా ఆదివారం చైర్‌పర్సన్ మొండితోక నాగరాణి, కమిషనర్ ఎం.దేవేందర్ వార్డుల్లో పర్యటించారు. 4, 5, 6, 7, 8, 12వార్డుల్లో ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలు పరిష్కరిస్తామని, ప్రజలు సహకరించాలన్నారు.



తిరుపతిరావు నివేదికను రద్దుచేయాలి: ఏఐఎస్ఎఫ్

మధిర రూరల్, డిసెంబరు 31: కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజులపై ప్రొఫెసర్ తిరుపతిరావు ఇచ్చిన నివేదికను రద్దుచేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మడుపల్లి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల ముఖ్యకార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం పదిశాతం ఫీజులు పెంచుకోవచ్చునని ఈనివేదికలో ఇచ్చారన్నారు. దీనివల్ల తల్లిదండ్రులపై ఫీజులభారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. తిరుపతిరావు కమిటీ సిఫారసులు ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రయోజనం చేకూర్చేలా ఉందని, తక్షణమే ఈకమిటీని సిఫారసులను రద్దుచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఆసంఘం మండల కార్యదర్శి పి.వెంకటేశ్వరరావు, పవన్, సాయి, నరేంద్ర, వెంకట్ పాల్గొన్నారు.

పారిశుధ్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం

జడ్పీ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత

మధిర రూరల్, డిసెంబరు 31: పారిశుధ్యంతోనే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమవుతుందని జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ గడిపల్లి కవిత పేర్కొన్నారు. ఆదివారం మధిరలోని ఎంపీడీవో కార్యాలయంలో మధిర మండలాన్ని నూరుశాతం మలవిసర్జన రహిత మండలంగా ప్రకటించిన సందర్భంగా ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా జరిగిన సమావేశంలో జడ్పీచైర్‌పర్సన్ కవిత మాట్లాడుతూ 85శాతం వ్యాధులు అపరిశుభ్రత కారణంగానే వస్తున్నాయని, ప్రధానంగా బహిరంగ ప్రదేశాల్లో మల, మూత్రవిసర్జన చేయటమే దీనికి కారణమన్నారు. మధిర మండలంలోని 23గ్రామపంచాయతీల్లో నూరుశాతం మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి మండల అధికారులు ఆదర్శంగా నిలిచారని అభినందించారు. ఈసందర్భంగా ఎంపీడీవో ఆల్బర్ట్‌తోపాటు పలువురు అధికారులను జడ్పీచైర్‌పర్సన్, డీపీవో చేతులమీదుగా సన్మానించారు. అలాగే మండల అధికారులు జడ్పీచైర్‌పర్సన్‌ను సన్మానించారు. కృష్ణాపురం, ఖమ్మంపాడు సర్పంచ్‌లు కర్నాటి రామారావు, వెంకయ్యబాబును సన్మానించారు. ఈకార్యక్రమంలో డీపీవో శ్రీనివాసరెడ్డి, ఎంపీపీ వేమిరెడ్డి వెంకట్రావమ్మ, జడ్పీటీసీ సభ్యురాలు మూడ్ ప్రియాంక, ఎంపీడీవో ఆల్బర్ట్, ఎంఈవో వై.ప్రభాకర్, ఈవోఆర్డీ రాంబాబు, మండలపరిషత్ సూపరింటెండెంట్ కర్నాటి శ్రీధర్, ఐకేపీ ఏపీఎం రాంబాబు, సాక్షరభారత్ మండల కోఆర్డినేటర్ శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్, ఐకేపీ సిబ్బంది, అన్నిగ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయిస్తున్న దృశ్యం







ఉత్సాహంగా నూతన సంవత్సర వేడుకలు





కేక్ కట్‌చేస్తున్న కరస్పాండెంట్ అంజన్‌బాబు, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు

మధిర రూరల్, డిసెంబరు 31: మధిర సమీపంలోని ఆత్కూరు వద్దగల శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పెద్దఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ముందుగా నూతనసంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో స్కూల్ కరస్పాండెంట్ బట్టా అంజన్‌బాబు, ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

శ్రీనిధి స్కూల్లో: మధిర సమీపంలోని ఆత్కూరు వద్దగల శ్రీనిధి కాన్సెప్ట్ స్కూల్లో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈసందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. కేక్ కట్‌చేసి స్వీట్లు పంచిపెట్టారు. ముందుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ బట్టా అంజన్‌బాబు మాట్లాడుతూ వచ్చే నూతన సంవత్సరంలో కూడా విద్యార్థులు చక్కగా చదివి పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. విద్యార్థినీ, విద్యార్థుల ఆటపాటలతో ఉర్రూతలూగించారు. విద్యార్థుల కోలాహలం నడుమ ఈ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బి.శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సుశీల బీఈడీ కళాశాలలో: మధిర మండలం కృష్ణాపురంలోని సుశీల బిఈడీ, డీఎడ్ కళాశాలలో ఆదివారం నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కళాశాల కరస్పాండెంట్ కరివేద వెంకటేశ్వరరావు పాల్గొని కేక్ కట్‌చేసి స్వీట్లు పంపిణీచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు నూతన సంవత్సరంలో కొత్త లక్ష్యాలను ఎంచుకొని వాటిని సాధించే దిశగా ప్రణాళిక వేసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. ఈకార్యక్రమంలో బీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ దారెల్లి అశోక్, అధ్యాపకులు ఆర్.శ్రీనివాసరావు, ఎం.వెంకటలక్ష్మి, ఎం.విజయలక్ష్మి, జి.వెంకటముత్తయ్య, వై.రవి, జె.బాబూరావు, చటారి రవికుమార్, జె.మోహన్‌రావు, సూపరింటెండెంట్ సాధినేని పూర్ణచంద్రరావు, క్లర్క్ ఏ.శ్రీనివాసరెడ్డి, అటెండర్ మాధవరావు తదితరులు పాల్గొన్నారు.





కేక్ కట్‌చేస్తున్న కరస్పాండెంట్ కరివేద వెంకటేశ్వరరావు

ఉపాధి బకాయిలను వెంటనే చెల్లించాలి: వ్యకాసం

చింతకాని, డిసెంబర్ 31: పెండింగ్‌లో ఉన్న ఉపాధి హామీ బిల్లులను వెంటనే చెల్లించాలని వ్యవసాయకార్మికసంఘం సహాయకార్యదర్శి పంగ గోపయ్య ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. మండలపరిధిలోని పాతర్లపాడు గ్రామంలో శనివారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం జీవో నెం.1786తో ఉపాధి మేట్లను తొలగించాలని ప్రయత్నిస్తోందని, వెంటనే ఆనిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు. ఈకార్యక్రమంలో వ్యకాస ఉపాధ్యక్షుడు చెరుకుపల్లి సుందరయ్య, మెట్టు చింతల శ్రీనివాసరావు, బత్తుల ప్రసాద్, కుమ్మరి సతీష్, మాచెర్ల సూర్యం, జువ్విశెట్టి వెంకటేశ్వర్లు, ఎన్.వెంకటేశ్వర్లు, వీరబాబు, గరికపాటి కుటుంబరావు, సైదరావు పాల్గొన్నారు.









(Dwaraka) https://t.me/telugudailynews

వైరా

నేడు కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ

కారేపల్లి డిసెంబర్ 31: తహసీల్దార్ కార్యాలయంలో ఎమ్మెల్యే మదన్‌లాల్ సోమవారం కళ్యాణలక్ష్మీ, షాదిముబారక్ చెక్కులు పంపిణీ చేస్తారని తహసీల్దార్ శ్రీనివాసరావు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్యాలయంలో మద్యాహ్నం 1 గంటలకు కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. లబ్ధిదారులు సకాలంలో హాజరుకావాలని తహసీల్దార్ కోరారు.

వైరా మండల సమాచారం

వైరా డీఎస్పీ	9440904880
వైరా సీఐ	9440795338
వైరా ఎస్ఐ	9490594209
తహసీల్దార్	9849906086
ఎంపీడీవో	9440906925
పీఆర్ఐడీఈఈ	9490852382
పీఆర్ ఏఈఈ	9440584619
ఆర్‌డబ్ల్యూఎస్ డీఈఈ	8008502324
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈఈ	9701364003
నీటిపారుదలశాఖ ఏఈఈ	9550216346
ఎక్సైజ్ సీఐ	9440902673
వైరా ఎంవీఐ	9848528609
సబ్‌ట్రెజరీ	8749-251004
ఏటీవో	7995569671
ఎస్టీవో	7995569670

ఆర్భాట ప్రచారం.. ఏర్పాట్లు శూన్యం

8 ఈ పాస్ విధానంలో

రేషన్ పంపిణీ జరిగేనా?

వైరా, డిసెంబరు 31: ఈపాస్ మిషన్ల ద్వారానే జనవరిలో రేషన్ సరఫరా చేస్తామని ప్రభుత్వం ఆర్భాట ప్రచారం చేసింది. అయితే ఇంతవరకూ కనీస ఏర్పాట్లు జరుగలేదు. ప్రచార ఆర్భాటమే తప్ప పనులు శూన్యంగా ఉన్నాయనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రేషన్ దుకాణాల్లో వినియోగదారులు నష్టపోకుండా, అక్రమాల నిరోధానికిగానూ ఈ పాస్ విధానంలో రేషన్ పంపిణీ చేయాలని ఏడాది కిందటే ప్రభుత్వం నిర్ణయించింది. ఇంతవరకూ అమలుకు నోచుకోలేదు. అయితే ఈనెలలో జిల్లా వ్యాపితంగా రేషన్ డీలర్లకు ఈపాస్ మిషన్లను కూడా డీలర్లకు అందజేశారు. ఆతర్వాత ఎలక్ట్రానిక్ కాంటాలు పంపిణీ చేశారు. జిల్లా జాయింట్ కలెక్టర్ వినయ్‌కృష్ణారెడ్డి, డీఎస్‌వో సంధ్యారాణి స్వయంగా ఈ కార్యక్రమాలను పర్యవేక్షించారు. ఇంతవరకూ బాగానే ఉంది. జనవరిలో ఈపాస్ మిషన్ల ద్వారానే రేషన్ పంపిణీ చేయాలని ఆదేశించారు. అయితే ఈ మిషన్లు అమర్చే కాంట్రాక్టర్, సిబ్బంది అడ్రసులేరు. చాలా గ్రామాల్లో ఇంటర్నెట్ సౌకర్యం కూడా లేదు. ఫలితంగా ఈ పాస్ విధానం అమలుపై నీలి నీడలు కమ్ముకున్నాయి. జనవరిలో ఏవిధానంలో రేషన్ పంపిణీ చేయాలో తెలియని అయోమయ పరిస్థితుల్లో డీలర్లుఉన్నారు. ఈ విషయంలో జిల్లా అధికారులు ఒక స్పష్టత ఇచ్చి తదుపరి చర్యలు తీసుకోవాల్సి ఉంది.



డీలర్లకు అందజేసిన ఈపాస్ మిషన్, ఎలక్ట్రానిక్ కాంటా

ఈపాస్ యంత్రాల వినియోగంపై శిక్షణ, అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

మహిళ మెడలో గొలుసు చోరీ



కొణిజర్ల,డిసెంబరు 31: ద్విచక్రవాహనం పై ఇద్దరు వ్యక్తులు వచ్చి పశువులు తోలుకొని వెళ్తున్న మహిళ మెడలో నుంచి మూడు తులాలు బంగార గొలుసు అపహరించిన సంఘటన ఆదివారం తనికెళ్ల సమీపంలో జరిగింది. బాధితురాలు కథనం ప్రకారం గ్రామానికి చెందిన మేకల సాయమ్మ ఉదయం తొమ్మిది గంటల సమయంలో పశువులను తోలుకొని పొలం వద్దకు వెళ్తుండగా తుమ్మలపల్లి రోడ్డు దగ్గర ఇద్దరు వ్యక్తులు ద్విచక్రవాహనం పై వచ్చి సాయమ్మ మెడ వంచి బంగారుతాడు, నల్లపూసల గొలుసును లాకున్నారు. వారితో కొద్దిసేపు వాగ్వాదం జరిగింది. దుండగులు ఆమెను నెట్టివేసి వాహనం పై ఎక్కి పరారయ్యారు. చుట్టు పక్కల వారు అక్కడకు చేరుకున్నారు. అప్పటికే దుండగులు బంగారంతో ఉడాయించారు. బాధితురాలు పొలీసులకు ఫిర్యాదు చేసింది.

స్టార్టర్ పెట్టె అపహరణ

కొణిజర్ల,డిసెంబరు 31: మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ఇజ్జగాని రామరావు అనే రైతు పంటచేలో ఉంచిన స్టార్టర్ పెట్టెను గుర్తుతెలియని వ్యక్తులు అపహరించారు. బాధిత రైతు పొలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన్నట్లు తెలిపాడు.

పాలేరు జలవిద్యుత్ కేంద్రంలో ఉత్పత్తి ప్రారంభం

కూసుమంచి, డిసెంబరు 31: పాలేరు జలవిద్యుత్‌కేంద్రంలో అధికారులు ఆదివారం విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించారు. పాలేరు జలాశయం నుంచి ఎడమకాల్వకు 2200 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. దీంతో ప్రాజెక్టులో రెండు యూనిట్లు ఉండగా ఒక యూనిట్ ద్వారా ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది.

ఎన్టీఆర్ సేవాసమితి ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



కాలెండర్ ఆవిష్కరిస్తున్న సమితి సభ్యులు

వైరా, డిసెంబరు 31: ఎన్టీఆర్ సేవాసమితి ఆధ్వర్యంలో ఆదివారం వైరాలో 2018సంవత్సర క్యాలెండర్‌ను టీడీపీ మండల కమిటీ అధ్యక్షుడు చెరుకూరి చలపతిరావు తదితరులు ఆవిష్కరించారు. ఎన్టీఆర్ సేవాసమితి సభ్యులు చింతనిప్పు హరికృష్ణ, ఏపూరి వెంకటసాయి, మురళీ, మన్నెం సాయికృష్ణ, సతీష్, షేక్.చాంద్‌పాషా ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ, తెలుగుయువత నాయకులు కిసారి సురేందర్, రాయల నారాయణరావు, బొర్రా వినోద్, చింతనిప్పు మురళీధర్‌రావు, మోత్కూరి వెంకటేశ్వరరావు, కొణిధన వెంకటేశ్వరరావు, మేదరమెట్ల పూర్ణచంద్రరావు, మామిళ్లపల్లి రమేష్, చావా నారాయణ, ఉషారాణి, గింజుపల్లి జనార్ధన్, పుల్లయ్య, లింగమ్మ, శారద పాల్గొన్నారు.

వాసవీ కళ్యాణమండప నూతన కమిటీ ప్రమాణస్వీకారం



ప్రమాణస్వీకారం చేస్తున్న ఆర్యవైశ్య సంఘం నూతన కమిటీ సభ్యులు

వైరా, డిసెంబరు 31: శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నూతన పాలకవర్గం ఆదివారం ప్రమాణస్వీకారం చేసింది. అధ్యక్షుడిగా నంబూరు మధు, ఉపాధ్యక్షుడిగా డాక్టర్ పెరుమాళ్ల కృష్ణమూర్తి, దొడ్డా సుధాకర్, మిట్టపల్లి నాగి, సెక్రటరీగా అనుమోలు భాస్కర్‌రావు, కోశాధికారిగా నూకల ప్రసాదరావు ప్రమాణస్వీకారం చేశారు. ఖమ్మం వర్తకసంఘం అధ్యక్షుడు కొప్పు నరేష్‌కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రమాణం చేయించారు. ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు వనమా విశ్వేశ్వరరావు, కొప్పురావూరి వెంకటకృష్ణ, ఆర్యవైశ్య మండల, పట్టణ కమిటీ అధ్యక్షులు నూకల వాసు, మిట్టపల్లి వినోద్, పెనుగొండ ఉపేందర్‌రావు, మిట్టపల్లి సత్యంబాబు, రాయల నాగేశ్వరరావు, వనమా చిన్ని, చక్రి, శివ, రాయపూడి వెంకటేష్, రాయల నారాయణరావు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మలకు మైనార్టీల సన్మానం



మంత్రి తుమ్మలను సన్మానిస్తున్న మైనార్టీ నాయకులు

వైరా, డిసెంబరు 31: హజ్రత్‌అలీ ఇబ్నెతాలిబ్ మసీద్‌కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం వైరాలో రాష్ట్ర ఆర్‌అండ్‌బీశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావును సన్మానించారు. ఎమ్మెల్యే బాణోతు మదన్‌లాల్ కమిటీ వారిని మంత్రికి పరిచయం చేశారు. త్వరలో షాదీఖానా నిర్మాణాన్ని ప్రారంభిస్తామని తుమ్మల హామీ ఇచ్చారు. కమిటీ అధ్యక్షుడు సయ్యద్ అన్వర్, సెక్రటరీ షేక్.కౌసర్, సభ్యులు రంజాన్, బాబా, అబ్దుల్‌నబీ, యాకుబ్‌జానీ, సాజిద్, అబ్దుల్, నిజాం, రహీం, జానీ, ముస్తాక్, ముక్తార్, ఆరిఫ్, అక్బర్ పాల్గొన్నారు.

నేడు సాయిబాబా మందిరంలో అన్నదానం

వైరా, డిసెంబరు 31: వైరా రిజర్వాయర్ కుడికాల్వ(గండగలపాడు) సమీపంలోని సాయిబాబా మందిరంలో సోమవారం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశామని కమిటీవారు ప్రకటించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలుంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

రోడ్లు నిర్మించారు.. నిధులు మరిచారు

ఏన్కూరు, డిసెంబరు 31: మండలంలోని పలు గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మించి సుమారు ఆరేడునెలలు అవుతున్నప్పటికీ నేటి వరకు నిధులు రాకపోవడంతో రోడ్లు నిర్మాణం చేసిన వారు నానా అవస్థలు పడుతున్నారు. మండలంలోని యర్రబోడు తండా, శ్రీరాంగిరి, రాయమాధారం, జన్నారం, టీఎల్‌పేట తదితర గ్రామాల్లో ఉపాధి హామీ పథకం కింద సీసీ రోడ్లు నిర్మించారు. సుమారు రూ.30నుంచి రూ.40లక్షల మధ్య వీటికి నిధులు రావాల్సి ఉంది. అయితే అవి రాకపోవడంతో రోడ్లు నిర్మాణం చేసినవారు ఇబ్బందులు పడుతున్నారు. అయితే ఈ సమస్య జిల్లావ్యాప్తంగా పలు గ్రామాల్లో ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిర్మించిన సీసీ రోడ్లకు నిధులు మంజూరుచేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.



యర్రబోడు తండాలో సీసీ రోడ్డు

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

దేశానికే ఆదర్శంగా కేసీఆర్ పాలన

- పోచవరం పర్యటనలో మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి



పోచవరం ప్రాథమిక సహకార సంఘ భవనాన్ని ప్రారంభిస్తున్న మంత్రి తుమ్మల

కల్లూరు, డిసెంబర్ 31: దేశంలోనే ఆదర్శంగా నిలిచేలా ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకు ఆదర్శవంతమైన పాలన అందిస్తున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాల, మహిళా, శిశు, సంక్షేమ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. కల్లూరు మండలంలో ఆదివారం మంత్రి పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా పోచవరం గ్రామంలో ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యంతో అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలను తనకు శక్తిమేర అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాల అమలులో రాష్ట్రంలోనే ఖమ్మం జిల్లాను అగ్రగామిగా నిలపాలనే ధ్యేయంతో పని చేస్తున్నానన్నారు. జిల్లాలో రూ.45వేల కోట్ల అంచనాతో మిషన్ భగీరథ పథకాన్ని చేపట్టామని వచ్చే ఉగాది నాటికి ప్రతి ఇంటికి నల్లా ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని జనవరి 1వ తేదీ నుంచి వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. వచ్చే సంవత్సరం నుంచి రైతులకు పెట్టుబడిగా ఎకరానికి రెండు పంటలకు గాను రూ.8వేలు రైతుల ఖాతాల్లో జమ చేస్తామన్నారు. యాదవులు, కురుమలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఇప్పటికే 35లక్షల గొర్రెలను పంపిణీ చేశామని, ఇంకా 45లక్షల గొర్రెలను పంపిణీ చేయాల్సి ఉందన్నారు. ఈ సందర్భంగా కల్లూరు మండలంలో ఇంకా మిగిలిఉన్న రహదారుల అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పోచవరం ప్రాథమిక సహకార సంఘంలో రైతులకు అందిస్తున్న సేవలపై ప్రశంసించారు. ఖమ్మం పార్లమెంట్ సభ్యుడు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ గత పాలకులకు భిన్నంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పాలన సాగుతోందన్నారు. ముఖ్యమంత్రి చేపట్టిన సంక్షేమ పథకాలను దేశంలోని బీజేపీ పాలిత రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కాపీ కొడుతున్నాయన్నారు. సభలో రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ, ఎస్సీ కార్పొరేషన్ ఛైర్మన్‌లు కొండబాల కోటేశ్వరరావు, పిడమర్తి రవి, జడ్పీ ఛైర్‌పర్సన్ గడిపల్లి కవిత, జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ఛైర్మన్ మువ్వా విజయ్‌బాబు, మధిర మాజీ ఎమ్మెల్యే కట్టా వెంకటనర్సయ్య, సత్తుపల్లి డివిజన్ ఆత్మా ఛైర్మన్ కట్టా అజయ్‌కుమార్, మండల టీఆర్‌ఎస్ పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావులు ప్రసంగించారు.

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి

కల్లూరు మండలంలోని పోచవరం గ్రామంలో రూ.55లక్షల అంచనాతో నిర్మించిన నూతన ప్రాథమిక సహకార సంఘ కార్యాలయ భవనం, మరో రూ.20లక్షల అంచనాతో నిర్మించిన ధాన్యం గోదాంను, కల్లూరు-మధిర రహదారిపై జీడీబీ పల్లి వద్ద రూ.2కోట్లతో నిర్మించిన వంతెనకు మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి ప్రారంభించారు. ఈ సందర్భంగా కల్లూరు, తల్లాడ మండలాల్లోని పలువురు లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను వారు పంపిణీ చేశారు. పోచవరంలో పీఎస్‌సీఎస్ సంఘం ఆధ్వర్యంలో నూతనసంవత్సర వేడుకలను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కేకును మంత్రి తుమ్మల, ఎంపీ పొంగులేటి కట్ చేసి ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సత్తుపల్లి డివిజన్ కట్టా అజయ్‌కుమార్ ఆధ్వర్యంలో మంత్రి, ఎంపీకి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ టీఆర్‌ఎస్ నాయకుడు, దిశా సభ్యుడు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్‌కుమార్, ఎంపీపీ వలసాల జయలక్ష్మి, టీఆర్‌ఎస్ మం డల పార్టీ అధ్యక్షుడు పాలెపు రామారావు, జిల్లా రైతు సమన్వయ కమిటీ సభ్యుడు పసుమర్తి చంద్రరావు, మండల రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, స్థానిక సర్పంచి గొర్రెపాటి యశోద, ఎంపీటీసీ కాటేపల్లి రాణి, ఆర్డీవో కుముదిని సింగ్, ఆత్మా డైరక్టర్లు నర్వనేని అంజయ్య, పుసులూరి శ్రీనివాసరావు, జిల్లాలోని పలు అధికారులు, ప్రజా ప్రతినిధిలు పాల్గొన్నారు.

మంత్రి తుమ్మల సమక్షంలో టీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక

పోచవరం గ్రామంలో మంత్రి తుమ్మల సమక్షంలో టీడీపీ గ్రామశాఖ అధ్యక్షుడు చింతలపూడి సత్యనారాయణ, తెలగవరం, మర్లపాడు గ్రామాలకు చెందిన టీడీపీ నాయకులు పాటి రామారావు, మాచినేని కృష్ణమూర్తి, పిచ్చయ్యలు టీఆర్‌ఎస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి టీఆర్‌ఎస్ కండువాలు కప్పి వారికి ఘన స్వాగతం పలికారు.

జర్నలిస్టుల ఇళ్లస్థలాల సమస్య

పరిష్కారానికి కృషి

- ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్



ఖమ్మంటౌన్ డిసెంబర్ 31: ఖమ్మంపట్టణంలో పని చేస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమ స్య పరిష్కారానికి కృషి చే స్తానని ఖమ్మం ఎమ్మెల్యే పు వ్వాడ అజయ్ కుమార్ తెలి పారు. తననివాసంలో ఆదివా రం విలేకరులతో మాట్లాడారు. చాలాకాలంగా జర్నలిస్టుల ఇళ్లస్తలాల సమస్య పెండింగ్‌లో ఉందని, ఈ సమస్యను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకెళ్లి దశలవారీగా పట్టణంలో ఇళ్లస్థలా లు కేటాయిస్తాని తెలిపారు. పట్టణంలో ఇప్పటికే దానవాయిగూడెం వద్ద చూసిన స్థలంతోపాటు ఇతరచోట్ల ఖాళీగా ఉన్న ప్రభుత్వ స్థలాలను గుర్తించి జర్నలిస్టులకు ఇళ్ల కేటాయిస్తా మన్నారు. ముఖ్యమంత్రి కేసీ ఆర్ మంత్రి కేటీఆర్ కూడా జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు సుముఖంగా ఉన్నారని తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వరావుతో ఇప్పటికే ఇళ్లస్థలాలు ఇవ్వాలనే విషయంపై చర్చించడం జరిగిందని మంత్రి కూడా ఇళ్లస్థలాలు ఇచ్చేందుకు చర్యలు తీసుకుందామని, మంత్రితో మరోసారి చర్చించి, అధికారులతో మాట్లాడి ఇళ్లస్థలాల సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. సమావేశంలో జర్నలిస్టుల సంఘాలనాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.



ఓ హాస్టల్‌లో విద్యార్థినుల నృత్యం



ఖమ్మంలో డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు చేస్తున్న పోలీసులు

న్యూజోష్..

ఖమ్మం సాంస్కృతికం, డిసెంబరు 31: జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం సందడిగా సాగాయి. న్యూజోష్‌తో యువత కేరింతలు కొట్టింది. అర్ధరాత్రి ఉత్సవాలు అంబరాన్నంటాయి. ఖమ్మం నగరంలో బాణాసంచా వెలుగులతో కొత్త ఏడాదికి స్వాగతం పలికారు. చిన్నా పెద్ద వీధుల్లోకి వచ్చ బంధువులు, స్నేహితులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. స్నేహితులు, తోటి ఉద్యోగులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు గ్రీటింగ్‌కార్డ్సు, పుష్పగుచ్చాలను కొనుగోలులో పలువురు బిజీగా గడిపారు. ప్రత్యేకంగా గ్రీటింగ్‌లు, కేక్‌లు, స్వీట్ల దుకాణాల వద్ద అమ్మకాల సందడి నెలకొంది. రాత్రి వేళ పోలీసులు డ్రంకెన్‌డ్రైవ్ తనిఖీలు జరిపారు.

ఈ పోస్ సరే..

ఖాళీల సంగతేంటీ..!

- చౌకదుకాణల్లో 'బినామీ'లదే రాజ్యం
- ఉమ్మడి జిల్లాలో 73దుకాణాలకు ఇన్‌చార్జ్‌లే దిక్కు



ఖమ్మం కలెక్టరేట్: రేషన్ పంపిణీకి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించేందుకు సిద్ధమైన పౌరసరఫరాల శాఖ ఖాళీగా ఉన్న డీలర్ల నియామకం విషయంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఖమ్మం జిల్లాలో 669 రేషన్‌దుకాణాలుండగా వాటిలో 50వరకు బినామీలే నిర్వహిస్తున్నారు. అధికారులు తెలిపిన ప్రకారం ఖమ్మం రెవెన్యూ డివిజన్‌లో 38, కల్లూరు రెవెన్యూ డివిజన్‌లో 15ఖాళీలు ఉన్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో 442దుకాణాలు ఉన్నాయి. ఇక్కడ కూడా 20దుకాణాలకు డీలర్లు లేరు. వీటిని ఇన్‌చార్జ్‌ల పేరుతో నిర్వహిస్తున్నారు. రెండు జిల్లాల్లోనూ ఒక్కో డీలర్ రెండు మూడు దుకాణాలను అదనంగా నిర్వహిస్తున్నారు. అంతేకాకుండా 'పేరు ఒకరిది.. పని ఒకరిది' అన్నట్లు ప్రభుత్వం ఒకరికి చౌకదుకాణాన్ని కేటాయిస్తే దాన్ని వేరొకరికి అమ్ముకుని సొమ్ముచేసుకుంటున్నట్లు సమాచారం. ఈ కారణంగా ఉమ్మడి జిల్లాలో పౌరసరఫరాల దుకాణాలు బినామీలతోనే కొనసాగుతున్నాయి. ఇలాంటి వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన పౌరసరఫరాల అధికారులు మాత్రం చోద్యం చూస్తున్నారు. డీలర్ల పనితీరుపై వినియోగదారులు పలు ఆరోపణలు చేస్తున్నప్పటికీ అధికారుల స్పందన మాత్రం సరిగా లేదన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. బినామీలతో నడుస్తున్న దుకాణాలను మూసివేసి సదరు వ్యక్తులపై కేసులు నమోదు చేయాల్సి ఉన్నప్పటికీ ఆ దిశగా స్పందించక పోతున్నారు. మరోవైపు రెండేళ్లుగా ఖాళీగా ఉన్న రేషన్‌దుకాణాలకు డీలర్లనియామకం చేపట్టడానికి అధికారులు చర్యలు తీసుకోలేకపోతున్నారు.

ఖాళీలే అధికం..!

ఖమ్మం జిల్లాలోని రెండు డివిజన్లలోనూ అనేక రేషన్‌దుకాణాలకు డీలర్లు లేకపోవడంతో ఇన్‌చార్జ్‌ల ఆధ్వర్యంలోనే నిర్వహిస్తున్నారు. ఖమ్మం డివిజన్‌లో 511చౌకదుకాణాలుండగా 38 డీలర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. కల్లూరు రెవెన్యూ డివిజన్‌లో 157దుకాణాలుండగా 15ఇంకా ఖాళీగా ఉన్నాయి. కొత్తగూడెం జిల్లాలో 422దుకాణాలు ఉండగా 20ఖాళీలు ఉన్నాయి. రేషన్ దుకాణాలు నిర్వహించడానికి ప్రభుత్వం రిజర్వేషన్ల నిష్పత్తి ప్రకారం నియమించాల్సి ఉంటుంది. వాస్తవానికి ఎస్టీలకు 15శాతం, షెడ్యూల్‌తెగలకు 6శాతం, వికలాంగులకు 3శాతం, వెనుకబడిన తరగతుల వారికి 25శాతాన్ని కేటాయించాల్సి ఉంది. కానీ 'పలుకుబడి ఉంటే చాలు రేషన్ దుకాణం' అన్నట్లు అధికారుల తీరు ఉందని పలువురు ఆరోపిస్తున్నారు.

కొత్తకష్టాలు

రేషన్ వినియోగదారులకు కొత్త ఏడాదిలో కొత్త కష్టాలు ఎదురుకాబోతున్నాయి. రేషన్ వ్యవస్థలో అక్రమాలను నిరోధించాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ఈ-పోస్‌ను జనవరి నుంచి అమలు చేస్తోంది. ఇప్పటికే రెండు జిల్లాల్లోనూ డీలర్లకు ఈ-పోస్ యంత్రాలను పంపిణీ చేసింది. ఇప్పటి వరకు వినియోగదారులు వీలుకుదిరినప్పుడు వెళ్లి రేషన్ తీసుకునేవారు. అలాగే పని వత్తిలో ఉంటే పక్కింటివాళ్లతోనో, తెలిసినవాళ్లతోనో రేషన్ సరుకులు తెప్పించుకునేవారు. కానీ 'ఈ-పోస్' అమలుతో విధిగా కుటుంబ సభ్యులే రేషన్‌దుకాణానికి వెళ్లి సరుకులు తెచ్చుకోవాల్సిఉంటుంది. అంతే కాకుండా జిల్లాలో మెజారిటీ డీలర్లు తమ దుకాణాలు నిర్వహిస్తూనే తమకు కేటాయించిన దుకాణాల్లో ఇన్‌చార్జ్‌గా ఏకకాలంలో సరుకులు ఇవ్వాల్సి ఉంటుంది. అయితే కొత్త విధానంలో ఇలా నిర్వహించే పరిస్థితులు కనిపించడంలేదు. ఒకే డీలర్ ఒకే సారి రెండు దుకాణాలకు సంబందించిన సరుకులను ఎలా విక్రయిస్తారన్నది అంతుచిక్కడంలేదు. దీనిపై జిల్లా అధికారులు ఏలాంటి చర్యలు తీసుకుంటారో అర్థంకాని పరిస్థితి ఉంది. వినియోగదారులు ఇన్‌చార్జ్ డీలర్ దగ్గరికి వెళ్లి తీసుకోవాలా..? తమకు కేటాయించిన దుకాణ ం వద్దకు వెళ్లాలా..? అనే విషయమై స్పష్టత లేక అయోమయంలో ఉన్నారు. రేషన్‌దుకాణాలు కేటాయించే సమయంలో ప్రభుత్వం అప్పట్లో మహిళా సంఘాలకు కొన్ని దుకాణాలకు కేటాయించింది. ఇప్పటికీ వారికి పూర్తిగా ఆథరైజేషన్ ఇవ్వలేదని తెలుస్తోంది. అయితే వాళ్లకు కూడా ఈ-పోస్ మిషన్లను పంపిణీ చేశారు. వారిని కూడా క్రమబద్దీకరించాల్సిన అవసరం ఉంది. ఈ అంశాలన్నీ పరిగణలోకి తీసుకోకుండా, రేషన్‌డీలర్ల నియామకం చేపట్టకుండానే ఈ-పోస్ వ్యవస్థను అమలుచేస్తే క్షేత్రస్థాయిలో అనేక సమస్యలు ఎదురయ్యే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు. జిల్లా అధికారులు దృష్టిసారించాలని కోరుతున్నారు.

త్వరలో రేషన్‌డీలర్ల ఖాళీల భర్తీకి సన్నాహాలు

డీఎస్వో సంధ్యారాణి

ఈ-పోస్ అమలైన తర్వాత త్వరలో జిల్లాలో ఖాళీగా ఉన్న రేషన్‌డీలర్ల నియామకం చేపట్టనున్నాం. ఇన్‌చార్జ్ దుకాణాల్లో ఈ-పోస్ అమలుకు ఇబ్బందులు ఉంటాయన్న విషయమై ప్రశ్నించగా ఒక పూట తమకు కేటాయించిన దుకాణంలో మరోపూట ఇన్‌చార్జ్ దుకాణంలో సరుకులు ఇవ్వాల్సిందిగా ఆదేశాలిచ్చాం.

పోలీస్ సిబ్బందికి సేవా పతకాలు

ఖమ్మం క్రైం, డిసెంబరు 31: నూతన సంవత్సరం సందర్భంగా పోలీస్ సిబ్బందికి ప్రభుత్వం ఆదివారం పోలీస్‌సేవా పతకాలను ప్రకటించింది. విధి నిర్వహణల్లో పోలీస్ సిబ్బంది చూపిన ప్రతిభకుగానూ ఈ పతకాలను ప్రకటించారు. జిల్లాలో ఇంటిలిజెన్స్ సీఐ బి.నాగేశ్వరరావుకు మహోన్నత సేవా పతకం, ఎస్‌బీ సీఐ రమణ మూర్తి తోపాటు కానిస్టేబుళ్లు ఎన్. కృష్ణ, శ్రీధర్‌లకు ఉత్తమ సేవా పతకం, రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, ఏఆర్ ఎస్ఐ ఎస్‌కే చాంద్ మధిర ఎస్ఐ ఆదిశేషు, డీబీకే రత్నం, కానిస్టేబుళ్లు ఎన్‌వీ హరినారాయణ, బి.రామ్మోహన్‌రావులకు సేవా పతకాలు ప్రకటించారు.

(Dwaraka) https://t.me/telugudailynews





365 రోజుల గిఫ్ట్!



న్యూ ఇయర్ అంటే ... నూతన అనుభవాలు, మరిన్ని విజయాలతో సరికొత్త జీవితాన్ని మన కిచ్చే సంవత్సరం అని అర్థం. కొత్త సంవత్సరం అంటే పిల్లల పండుగ కూడా. అంటే అడగకుండానే లభించే ఈ 'ఏడాది కాలం' అనే విలువైన బహుమానాన్ని ఉపయోగించుకుంటే పిల్లల జీవితం పండుగ అవుతుంది. లేదా మరో ఏడాది దండగ అవుతుంది. అలా కాకూడదంటే కొత్త సంవత్సరం మొదలైన రోజే పిల్లలు మంచి నిర్ణయాలు తీసుకోవాలి. మరికొన్ని మంచి అలవాట్లు చేసుకోవాలి. అవేంటంటే...

కొత్త విషయాలు నేర్చుకోవడం!

పాటలు పాడటం, నచ్చిన ఆటల పోటీల్లో పాల్గొనటం, ఇష్టమైన పుస్తకాలు, వార్తాపత్రికలు చదవటం, చిన్నపాటి వ్యాయామాలు చేయటం ఇలా.. ఏవైనా మీకు నచ్చిన విషయాల మీద సమయం కేటాయించండి. దానికి సంబంధించి నిర్ణయం తీసుకొని పాటించాలి. దీనివల్ల కొత్త సంగతులు తెలుస్తాయి. ఆరోగ్యంగా ఉంటారు.

చదువుకు ఓటేయండి!

చదువులో మీకు ఇష్టమైన సబ్జెక్ట్‌ను బాగా నేర్చుకోండి. అలాగే కష్టంగా అనిపించే సబ్జెక్ట్‌ల మీద దృష్టి సారించి, మంచి మార్కులు తెచ్చుకోవడానికి ప్రయత్నించండి. దీనికోసం ఇంట్లో అమ్మ, నాన్న, అక్క, అన్నల సహాయం తీసుకోండి. అయినా ఇబ్బందిగా ఉంటే క్లాస్ టీచర్‌తో మాట్లాడండి. తరగతి పుస్తకాలకు మాత్రమే పరిమితమవకండి. మీకు నచ్చిన పుస్తకాలను ఎంచుకొని చదవండి. స్కూల్లో జరిగే వ్యాసరచన పోటీల్లో పాల్గొనండి.

ఆరోగ్యం జాగ్రత్త!

పిజ్జాలు, బర్గర్లు లాంటి చిరుతిండ్ల వల్ల ఆరోగ్యానికి హాని కలగటమే కాదు. దుబారా ఖర్చు పెరుగుతుంది. చిరుతిండ్లను మానేయాలని బంగా నిర్ణయించుకోండి. ఆరోగ్యంగా ఉంటారు. ఇంట్లో అమ్మ, నానమ్మలు వండిపెట్టిన అటుకులు, మురుకులలాంటి బలవర్ధకమైన , ఆరోగ్యకరమైన చిరుతిళ్లు తినండి. ప్రతిరోజూ వ్యాయామం చేయండి. చెమట పోసేదాక ఆటలాడండి. ఈత కొట్టటం, సైకిల్ తొక్కడం లాంటి పనులు తరుచూ చేయడం వల్ల వ్యాయామంతో పాటు ఆనందం మీ సొంతమవుతుంది.





ప్రకృతికి దగ్గరగా మెలగండి!

విద్యుత్తును పొదుపుగా వాడండి. అవసరం లేనప్పుడు ఫ్యాన్లు, లైట్ల స్విచ్‌లను ఆర్పేయండి. టీవీ చూడటం తగ్గించండి. పాఠశాలకు నడిచివెళ్లండి. దీనివల్ల ఖర్చు తగ్గుతుంది. పర్యావరణానికి మేలు చేసిన వారవుతారు. అలాగే మొక్కలు పెంచడం, పక్షులు, జంతువులను సాకడం లాంటి పనులు చేయండి. వీటితో స్నేహం వల్ల మీకు మంచి కాలక్షేపంతో పాటు సంతోషం లభిస్తుంది.

ఆనందంగా గడపండి!

ఎప్పుడూ చదువు, క్రమశిక్షణ అంటూ ఉంటే జీవితం బోర్ కొడుతుంది. మార్కులు అప్పటికప్పుడు సంతోషాన్నిస్తాయి. కానీ చిన్నతనంలో స్నేహితులతో కలసి ఆటలాడటం, ఈతకొట్టటం, ఇంట్లోవాళ్లతో కలసి సినిమాల కెళ్లటం, తిరునాళ్లలో తిరగటం లాంటివి ఎంతవయసు వచ్చినా తలుచుకున్నప్పుడల్లా ఆనందాన్ని పంచుతాయి. కాబట్టి వాటిని మిస్సవకండి.

హ్యాపీ న్యూఇయర్! ఆల్ ది బెస్ట్!!

ఒకటికి మూడు

చిత్రంలో కనిపిస్తున్న జంతువును తెలుగు, ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఏమంటారంటే..!

1.గుర్రం

2.horse

3. घोड़ा




సామెతలు

- అంత్య నిష్ఠూరం కన్నా ఆది నిష్ఠూరం మేలు
- అడిగే వాడికి చెప్పే వాడు లోకువ



— — దారి కనుక్కోండి



రంగులు వేయండి

పొడుపు కథలు


పళ్లున్నా నోరు లేనిది?

తెల్లని పోలీసుకు నల్లని టోపీ

పద్యం

చెప్పులోన రాయి చెవిలోన జోరీగ
కంటిలోని నలుసు కాలిముల్లు
ఇంటిలోని పోరు ఇంతింత గాదయా
విశ్వదాభిరామ వినురవేమ

భావం : చెప్పులో పడిన రాయి, చెవి దగ్గర జోరీగ, కంటిలో పడిన నలుసు, కాలికి గుచ్చుకున్న ముల్లు, ఇంట్లో తగువులు చెప్పలేని బాధ కలిగిస్తాయి.



బొమ్మ గీయండి

జంబ్లింగ్‌వర్డ్స్


ఈ కింది పదాలను సరిచేయండి

1. ARYE ▶ ....
2. ESFRH ▶ ....
3. ASTRT ▶ ....
4. PTYAR ▶ ....
5. ENFIDRS ▶ ....

జవాబులు

జంబ్లింగ్‌వర్డ్స్

1. YEAR
2. FRESH
3. START
4. PARTY
5. FRIENDS



చుక్కలు కలపండి

సూక్తి

జీవితంలో కోట్లు సంపాదించినా కలగని ఆనందం ఒక మంచి మిత్రుడు దొరికినప్పుడు కలుగుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణన్

'పాలేరు'లో మళ్లీ మొసళ్ల కలకలం

కూసుమంచి, డిసెంబరు 31: పాలేరు జలాశయంలో మళ్లీ మొసళ్ల కలకలంతో మత్స్యకారులు ఆందోళనకు గురయ్యారు. సూర్యాపేట జిల్లా మోతె మండలం అన్నారుగూడెం సమీపంలో పాలేరు జలాశయంలో సుమారు 4.5అడుగుల మొసలి కనబడటంతో జాలర్లు చంపేసినట్లుగా ఉన్న ఫొటో సోషల్‌మీడియాలో వైరల్ అయింది. ఈ విషయం పాలేరు చుట్టుపక్కల ప్రచారం జరగడంతో మత్స్యకారులు ఆందోళనకు గురయ్యారు. రెండు నెలలక్రితం పాలేరుకు చెందిన బత్తుల ఉప్పయ్యకు సుమారు 15మొసళ్లు కనిపించిన విషయం వెలుగులోకి వచ్చింది. మళ్లీ ఇప్పుడు మొసలి కనిపించిందంటూ ప్రచారం జరగడంతో భయభ్రాంతులకు గురవుతున్నారు. అసలు ఆ ఫొటో ఇక్కడిదేనా.. అంటూ ఆరా తీశారు.


వైరల్ అవుతున్న ఫొటో



























(Dwaraka) https://t.me/telugudailynews

కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన సండ్ర



ఖమ్మం కలెక్టరేట్, డిసెంబరు31: జిల్లా కలెక్టర్ డీఎస్ లోకేష్‌కుమార్‌ను ఆదివారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య కలిశారు. క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌ను కలిసిన సండ్ర తిరుమలేశుని క్యాలెండర్‌తో పాటు డైరీ అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతీ ఒక్కరికి మానసిక ప్రశాంతత అవసరం



నృత్యాలు చేస్తున్న చిన్నారులు

ఖమ్మంసాంస్కృతికం, డిసెంబరు31: ప్రతీ ఒక్కరికి మానసిక ప్రశాంతత అవసరమని ఏసీపీ గణేష్ తెలిపారు. ఆదివారం నగరంలో రోటరీక్లబ్ ఆఫ్‌స్తంబాద్రి ఆధ్వర్యంలో నిర్వహించిన 'ఆదివారం ఉదయం ఆటపాట' కార్యక్రమంలో ఏసీపీ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. మనసార నవ్వుకోవడం వల్ల ఎంతో ఆరోగ్యంగా ఉంటారన్నారు. రోటరీక్లబ్ ఆఫ్ స్తంబాద్రి ఆధ్వర్యంలో ఆటపాట కార్యక్రమం న్విహించడం అభినందనీయమన్నారు. రోటరీ క్లబ్ ఆఫ్ స్తంబాద్రి అధ్యక్షుడు కురువెళ్ల ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ యోగా, డీజీషో, ఎరోబిక్స్, ఆరోగ్యసూత్రాలు, గేమ్స్, సైక్లింగ్, వంటి క్యాక్రమాలు నిర్వహించి అందరిని ఆరోగ్యంగా ఉంచేలా కృషి చేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా యోగా, ఏరోబిక్స్, సినగీతాలకు నృత్యాలు చేసి ఆనందంగా గడిపారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి పుల్లఖండం సురేష్, కోశాధికారి తుమ్మలపుడి భూషణ్, రోటేరియన్స్ శ్రీనివాస్, రవికుమార్, నగేష్, రవిమారుత్, డాక్టర్స్ కె.ప్రదీప్, దేవేందర్, యుగంధర్, రామారావు పాల్గొన్నారు.

8 రోటరీక్లబ్ ఆటాపాటలో ఏసీపీ గణేష్



చిన్నారులకు- స్వీట్లు అందిస్తున్న ఏసీపీగణేష్




























365 రోజులు, 24 గంటలు మా సిబ్బంది మీకు అందుబాటులో... ఆంధ్రజ్యోతి దినపత్రిక కావలసిన వారు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు

CH.Ramesh (SR)	K.Sudhkar (SR)	CH.Shaker Rao (SR)	M.Shivakrishna (SR)	T.Ramesh Babu (A.C.O)	M.V. Suryanarayana
Gandhichowk, Saradhi Nagar, Nelakondapally				Khammam	Circulation Manager, Khammam
9985444946	9985440745	9985456017	9985414392	9985411340	9985411350

(Dwaraka) https://t.me/telugudailynews

(Dwaraka) https://t.me/telugudailynews

టీఆర్‌ఎస్‌లో చేరిన మాజీ ఎంపీటీసీ

ఖమ్మంటౌన్, డిసెంబర్ 31: కాంగ్రెస్‌కు చెందిన మాజీ ఎంపీటీసీ యామాల కోటయ్య ఆదివారం ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ సమక్షంలో టీఆర్‌ఎస్‌లో చేరారు. ఆయన బోనకల్లు మండలం కలకోట ఎంపీటీసీగా పనిచేశారు. ఈ కార్యక్రమంలో కలకోట సొసైటీ చైర్మన్ చావా లక్ష్మణరావు పాల్గొన్నారు.



'బీసీలు ఐక్యంగా ఉండాలి'

ఖమ్మంటౌన్ డిసెంబర్ 31: బీసీలు ఐక్యంగా రాజ్యాధికారం కోసం కృషి చేయాలని బీసీ జేఏసీ కన్వీనర్ పాల్వంచ రామారావు, ముఖ్యసలహాదారు, ఏఎంసీ మాజీ చైర్మన్ గుండాల కృష్ణ పేర్కొన్నారు. ఆదివారం యాదవ సంఘం రాష్ట్రనేత కూరాకుల నాగభూషణం నివాసంలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో బీసీ భవనం నిర్మించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ఈ సమావేశంలో నేతలు కూరపాటి వెంకటేశ్వర్లు, బొమ్మ రాజేశ్వరరావు, పారా నాగేశ్వరరావు, పిండిప్రోలు రామ్మూర్తి, వడ్డెబోయిన నర్సింహారావు, మామిడి వెంకటేశ్వర్లు, అమరగాని వెంకటేశ్వర్లు, చిలకల వెంకటనర్సయ్య పాల్గొన్నారు.

'ప్రజా సమస్యల పరిష్కారంలో విఫలం'

కామేపల్లి, డిసెంబరు 31: రాష్ట్రంలో ప్రజా సమస్యల పరిష్కారంలో టీఆర్‌ఎస్ ప్రభుత్వం విఫలమైందని సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల వెంకటేశ్వర్లు ఆరోపించారు. మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నూతన సంవత్సరంలో ప్రభుత్వం పనితీరు మారాలన్నారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

ఖమ్మం బైపాస్‌రోడ్/అర్బన్, డిసెంబరు31: రాష్ట్ర గౌడ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను నగరంలోని సంఘం కార్యాలయంలో కార్పొరేటర్ వడ్డెబోయిన నర్సింహారావు, గౌడసంఘం ఉపాధ్యక్షుడు అమరగాని వెంకన్నగౌడ్ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. అనంతరం నూతన సంవత్సరం సందర్భంగా కేక్‌కట్ చేసి కార్యకర్తలకు మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌గౌడ్, తిరుమలరావు, కృష్ణారావు, రవిగౌడ్, ఊర్మిళ, రాంబాబు, పద్మ, పాల్గొన్నారు.

బానిసత్వంపై బహుజనుల విజయమే..

- బహుజన ఉద్యోగుల సంఘం
- నగరంలో కొవ్వొత్తుల ర్యాలీ



అంబేద్కర్ విగ్రహం వద్ద...

ఖమ్మంసంక్షేమవిభాగం, డిసెంబరు31: బానిసత్వంపై బహుజనులు విజయం సాధించిన రోజు జనవరి 1 అని బహుజన ఉద్యోగుల సంఘం నాయకులు కలకొటి సంపత్‌కుమార్, బసవయ్య, పిడమర్తి రవి, బుద్ధిస్టు సొసైటీ సుభాస్‌చంద్రబోష్ తెలిపారు. ఆదివారం రాత్రి నగరంలో బహుజన ఉద్యోగుల సంఘం అధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి జెడ్పీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.

అనంతరం వారు మాట్లాడుతూ కొరేగామ్ గ్రామంలో బహుజనులపై జరిగిన ధాడులపై పోరాట ఫలితం మేరకు 1.1.1818న జనవరి 1 నూతన సంవత్సరంగా ప్రకటించారని అన్నారు. జనవరి 1ని బహుజనుల ఆత్మగౌరవ దినోత్సవంగా ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాజరాత్నం, నాగేశ్వరరావు, వీరబాబు, ఉపేందర్, మిరియాల నాగరాజు, బాలరాజు, విజయ్, లక్ష్మణ్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే సమగ్రాభివృద్ధి'



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న మానుకొండ రాధాకిషోర్

రఘునాధపాలెం, డిసెంబర్31: కాంగ్రెస్‌తోనే సమగ్రాభివృద్ధి సాధ్యమని ఏఎంసీ మాజీ చైర్మన్ మానుకొండ రాధాకిషోర్ అన్నారు. ఆదివారం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ నేతృత్వంలో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్రమంత్రి మాజీ మంత్రి రేణుకాచౌదరి మండలంలోని భావోజి తండాకు రూ.25లక్షల నిధులు కేటాయించారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు మలీదు వెంకటేశ్వర్లు, పార్టీ మండల అధ్యక్షుడు కోటేరు వెంకటరెడ్డి, సర్పంచ్ తమ్మిన్ని నాగేశ్వరరావు, కాలువ నర్సింహారావు, బండి వెంకన్న, బండి నాగేశ్వరరావు, భానోత్ కోటేష్, నాగులు పాల్గొన్నారు.

రేణుకాచౌదరి క్యాంపు కార్యాలయంలో

ఖమ్మంఅర్బన్ డిసెంబర్31: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముద్రించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను కేంద్ర మాజీ మంత్రి రేణుకాచౌదరి క్యాంపు కార్యాలయంలో ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మానుకొండ రాధాకిషోర్, దిరిశాల భద్రయ్య, రాయల నాగేశ్వరరావు పాల్గొన్నారు.

బాస్కెట్‌బాల్‌టోర్నీకి ముస్తాబవుతున్న కోర్టులు

ఖమ్మంస్పోర్ట్స్, డిసెంబర్ 31: ఈ నెల 2, 3, 4 తేదీల్లో నగరంలో జరిగే రాష్ట్రస్థాయి సీనియర్ పురుషుల, మహిళల బాస్కెట్‌బాల్ టోర్నీకి జిల్లా బాస్కెట్‌బాల్ అసోసియేషన్ బాధ్యులు ఏర్పాట్లు చేస్తున్నారు. అందులో భాగంగా పెవిలియన్‌గ్రౌండ్, సర్దార్‌పటేల్‌స్టేడియంలలోని బాస్కెట్‌బాల్ కోర్టులను సిద్ధం చేస్తున్నారు. క్రీడాకారులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చర్యలు తీసుకుంటున్నట్టు బాస్కెట్‌బాల్ అసోసియేషన్ జిల్లా సెక్రటరీ ఎంవీ రమణ తెలిపారు. రాష్ట్ర బాస్కెట్‌బాల్ అసోసియేషన్ సెక్రటరీ సందర్శించి పోటీలను సమర్థవంతంగా నిర్వహించాలని ఆదేశించారు.







(Dwaraka) https://t.me/telugudailynews

పొలంలోని మోటార్ స్టార్టర్ అపహరణ



కొణిజర్ల, డిసెంబరు 31: మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన ఇజ్జగాని రామారావు అనే రైతు వ్యవసాయ భూమిలోని స్టార్టర్ పెట్టెను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. ఈ మేరకు బాధిత రైతు ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు.

నయా జోష్..

- నగరంలో నూతన సంవత్సర సందడి
- కిటకిటలాడిన దుకాణాలు..



రాపర్తినగర్ - 2లో చిన్నారుల ఆటలు



గ్రీటింగ్‌కార్డులు కొనుగోలు చేస్తున్నదృశ్యం

ఖమ్మంసాంస్కృతికం, డిసెంబర్31: నగరంలో ఆదివారం నూతన సంవత్సర వేడుకల సందడి కనిపించింది. స్నేహితులకు, తోటి ఉద్యోగులకు, అధికారులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపేందుకు గ్రీటింగ్‌కార్డ్సు, పుష్పగుచ్ఛాలను కొనుగోలు చేశారు. ప్రత్యేకంగా గ్రీటింగ్, బొకేస్, స్వీట్ల దుకాణాలను ఏర్పాటుచేసి అమ్మకాలు జరిపారు. నగరంలోని ప్రతీ సెంటర్‌లో ప్రత్యేకంగా స్వీట్ దుకాణాలను ఏర్పాటు చేశారు. బొకేల స్టాల్స్ ఏర్పాటు చేశారు.



స్వీట్లు కొనుగోలు చేస్తున్న దృశ్యం



నగరంలో కేక్ కట్ చేస్తున్న యువతులు



'ఆంధ్రజ్యోతి'యూనిట్ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

నగరంలో జోష్

నూతన సంవత్సరం సందర్భంగా నగరంలో ఆదివారం రాత్రి సందడి కనిపించింది. యువకులు పెద్ద ఎత్తున నగరంలో ద్విచక్రవాహనాలపై తిరుగుతూ నూతన ఆంగ్ల సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హాస్టళ్లలో, ఇళ్ల వద్ద ప్రత్యేకంగా కేక్‌లు కట్ చేశారు.

రాపర్తినగర్ - 2లో...

ఖమ్మం గాంధీచౌక్, డిసెంబర్ 31: రాపర్తినగర్ - 2లో నూతన సంవత్సర వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా యువతీ, యువకులు వేడుకల్లో పాల్గొన్నారు. ఆటలు, పాటలు పోటీలతో ఉత్సాహంగా 2017కు వీడ్కోలు పలికి 2018కి స్వాగతం పలికారు.

'ప్రజాపోరాటాలు ఉధృతం చేయాలి'

ఖమ్మం అర్బన్, డిసెంబరు31: టీ మాస్ ఆధ్వర్యంలో ప్రజా పోరాటాలను ఉధృతం చేయాలని టీ మాస్ జిల్లా స్టీరింగ్ కమిటీ కన్వీనర్ యర్రా శ్రీకాంత్ సూచించారు. అమరావతి అధ్యక్షతన ఆదివారం జరిగిన ఖానాపురం హవేలి టీ మాస్ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజాసంక్షేమాన్ని మాటలకే పరిమితం చేశారని అన్నారు. టీ మాస్ ఆధ్వర్యంలో ఇంటింటికీ వెళ్లి ప్రజా సమస్యలను గుర్తిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాచర్ల భారతి, టీ మాస్ నేతలు పాల్గొన్నారు.

'నూతన సంవత్సరం సకల శుభాలు కలిగించాలి'

ఖమ్మంఅర్బన్, డిసెంబర్ 31: నూతన సంవత్సరం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు సకల శుభాలు కలిగించాలని డీసీసీ అధ్యక్షుడు అయితం సత్యం, కాంగ్రెస్ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు తాజుద్దీన్ ఆదివారం వేర్వేరు ప్రకటనల్లో కోరారు. ప్రజల కష్టాలు, నష్టాలు పాత సంవత్సరంతోనే ముగిసి పోవాలని ఆకాంక్షించారు.

కాంగ్రెస్ టాస్క్ ఫోర్స్ కమిటీ ఏర్పాటుకు ఆదేశం

ఖమ్మం అర్బన్, డిసెంబరు 31: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల పరిశీలనకు జిల్లా అనుబంధ కమిటీల ఏర్పాటుకు ఒక ప్రత్యేక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేయాలని టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి డీసీసీ అధ్యక్షుడికి ఉత్తర్వులు జారీ చేశారు. కమిటీల ఏర్పాటు విషయంలో స్థానిక నేతల మధ్య విభేదాలు తలెత్తకుండా అందరి సూచనలకు చోటు కల్పించే విధంగా టాస్క్ ఫోర్స్ కమిటీ పనిచేయాలన్నారు. ఈ కమిటీ ప్రతి సోమవారం డీసీసీ కార్యాలయంలో సమావేశమై పార్టీ కార్యక్రమాలను సమీక్షించాలని సూచించారు.

'విశ్రాంత ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి'

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబరు 31: విశ్రాంత అధ్యాపకుల సమస్యలను పరిష్కరించాలని జిల్లా రిటైర్డు కళాశాల టీచర్స్ అసోసియేషన్ అధ్యక్ష, ఉపాధ్యక్షుడు డాక్టర్ రంగారావు, డాక్టర్ డీపీసీ రావు కోరారు. ఆదివారం నగరంలోని ప్రభుత్వ మహిళాడిగ్రీ కళాశాలలో పెన్షనర్స్‌డేను నిర్వహించారు. పెన్షనర్స్ సమస్యలను వివరించారు. రాష్ట్రఅధ్యక్షుడు డాక్టర్ సీహెచ్‌విద్యాసాగర్ విశ్రాంత ఉద్యోగులను సన్మానించారు. కార్యక్రమంలో ఉమామహేశ్వరరావు ప్రిన్సిపాల్ మాధురి పాల్గొన్నారు.

'తారతమ్యం ఉండవద్దు'

ఖమ్మంఎడ్యుకేషన్, డిసెంబర్31: బేధ భావనలు లేకుండా అందరితో కలిసి పనిచేసే తత్వాన్ని అలవర్చుకోవాలని డాక్టర్ ప్రశాంతి సూచించారు. ఆదివారం నగరంలోని వివేకానంద ఇనిస్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్స్‌లెన్సీలో జరిగిన బాలవికాస్ శ్రద్ధ శిబిరంలో ఆమె మాట్లాడారు. 'నీది-నాది' అనే తారతమ్యం లేకుండా అందరితో కలిసి మెలిసి ఉండాలన్నారు.

'నూతన లక్ష్యాలతో విజయాలు సాధించాలి'



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే అజయ్‌కుమార్



బహుమతులు అందిస్తున్న సూరపనేని శేషుకుమార్

ఖమ్మం ఎడ్యుకేషన్, డిసెంబరు31: విద్యార్థులు నూతన సంవత్సరంలో నూతన లక్ష్యాలతో విజయాలు సాధించాలని ఎమ్మెల్యే పువ్వాడ అజయ్‌కుమార్ కోరారు. ఆదివారం నగరంలోని విన్‌ఫీల్డ్ పాఠశాలలో నిర్వహించిన మూడురోజుల గ్రాండ్ స్పోర్ట్స్‌డే ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ మనిషి దైనందిన జీవితంలో క్రీడలు ఎంతో అవసరమన్నారు. ప్రైవేటు పాఠశాలల యాజమాన్య సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి సూరపనేని శేషుకుమార్ మాట్లాడారు. విద్యార్థులు అన్ని రంగాల్లో ప్రావీణ్యం సాధించాలన్నారు. అనంతరం వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు మన్నె కిషోర్‌కుమార్, పోలవరపు శ్రీకాంత్, గద్దెపుల్లారావు, కార్పొరేటర్లు చావా నారాయణ, కొత్తపల్లి నీరజ, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

'సేవ్ తెలంగాణ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి'

ఖమ్మం బైపాస్‌రోడ్, డిసెంబర్ 31: సాధించిన తెలంగాణ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలంటే సేవ్‌తెలంగాణ నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని టీజేఏసీ జిల్లా కన్వీనర్ డాక్టర్ ఎస్ పాపారావు అన్నారు. నగరంలోని సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని, ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కాలయాపన చేస్తోందని అన్నారు. ప్రభుత్వాన్ని గద్దెదించే వరకు ఉద్యమాలు చేయాలని టీజేఏసీ నిర్ణయించిందని తెలిపారు. టీజేఏసీ ను గ్రామ స్థాయి నుంచి బలోపేతం చేయాలని, మండల కేంద్రాలలో గ్రామాలలో సమావేశాలు ఏర్పాటుచేయాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో కో కన్వీనర్లు చిర్రారవి, తిమ్మిడి హనుమంతరావు, రాము, ప్రభాకర్, అంబేద్కర్, చారి, వీరన్న, రవికుమార్, పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డాక్టర్ పాపారావు

'కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలి'

ఖమ్మం అర్బన్, డిసెంబరు31: జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మైనార్టీ సెల్ కృషి చేయాలని డీసీసీ అధ్యక్షుడు అయితం సత్యం పిలుపునిచ్చారు. డీసీసీ కార్యాలయంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ మైనార్టీ విభాగం ఆర్గనైజింగ్ కార్యదర్శిగా నన్నె బచ్చె, 27వ డివిజన్ అధ్యక్షుడిగా షేక్ ఇమాం సాహెబ్‌లను నియమించారు. వారి నియామక పత్రాలను అందజేసిన అనంతరం అయితం సత్యం మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నగర నాయకులు ఇసాక్ తదితరులు పాల్గొన్నారు.

కూరగాయలు

రకం	కిలో ధర
టమోట	10
వంకాయ	20
బెండకాయ	34
పచ్చిమిర్చి	26
కాకరకాయ	28
బీరకాయ	44
క్యాబేజీ	26
క్యారెట్	54
దొండకాయ	24
ఆలుగడ్డ	14
గోరుచిక్కుడు	30
దోసకాయ	20
సొరకాయ	10
పొట్లకాయ	24
చిక్కుడు	40
చామగడ్డ	44
కంద	60
బీట్‌రూట్	34
బీన్స్	44
ముల్లంగి	40
క్యాప్సికం	50
ములక్కాయ(1)	10
బచ్చలకూర	3
పాలకూర	3
తోటకూర	2.5
గోంగూర	2
కొత్తిమీర	10
ఉల్లిగడ్డలు	45

ఖమ్మం స్పోర్ట్స్

వాసవీక్లబ్ రీజియన్ చైర్మన్‌గా కిషోర్



కూసుమంచి, డిసెంబరు 31: వాసవీక్లబ్ ఖమ్మం రీజియన్ చైర్మన్‌గా కూసుమంచికి చెందిన కొత్తూరు కిషోర్ నియమితులయ్యారు. ఈమేరకు జిల్లా గవర్నర్ చిదిరాల లింగయ్య నియామకపు ఉత్తర్వులు అందజేశారు. ఇప్పటివరకు జోన్‌చైర్మన్‌గా పనిచేసిన కిషోర్ రీజియన్ చైర్మన్‌గా నియామకం చేయడం పట్ల వాసవీక్లబ్ సభ్యులు, ఆర్యవైశ్య సంఘ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు వాసవీ క్లబ్ ద్వారా మరింతసేవలు అందించనున్నట్లు పేర్కొన్నారు.

మిరపకు గుబ్బరోగం

- మొక్కలను తొలగిస్తున్న రైతులు
- తీవ్రంగా నష్టపోతున్న అన్నదాతలు
- మందులు పిచికారి చేయొద్దు: ఏవో

కూసుమంచి, డిసెంబరు 31: మిరప తోటలకు గుబ్బరోగం(వైరస్ తెగులు) ఆశిస్తోంది. దీంతో రైతులు ఎన్ని మందులు పిచుకారీ చేసినా అదుపులోకి రాకపోవడంతో చేసేదిలేక పీకేస్తున్నారు. దీంతో తీవ్రంగా నష్టపోతున్నారు. గత ఏడాది గిట్టుబాటు ధర లేకపోవడంతో ఈఏడాది రైతులు మిర్చిపంట తక్కువగానే సాగుచేశారు. మొదట పంట ఆశాజనకంగా ఉన్నా.. తీర చేతికందే సమయంలో తెగులు ఆశిస్తోంది. దీంతో ఆకులు ముడుచుకుపోయి మొక్కలు నిలువునా ఎండిపోతున్నాయి. మండలంలో సుమారు ఎనిమిది వేల ఎకరాల్లో మిర్చిసాగు చేశారు. ఈఏడాది భక్త రామదాసు ప్రాజెక్టు పుణ్యమా... అంటూ కొన్ని గ్రామాలలో చెరువులలోకి నీరు చేరింది. దీంతో భూగర్భ జలాలు పెరిగాయి. పంటలు ఆశాజనకంగా ఉన్నాయనుకున్నారు. తీరా పంట కాపుకొచ్చే దశలో వైరస్‌సోకడంతో కళ్ల ముందే ఎండిపోతుంది. ఎక్కువగా కూసుమంచి కోక్యాతండ, లోక్యాతండ, నేలపట్ల, మునిగేపల్లి, గట్టుసింగారం, చేగొమ్మ, ముత్యాలగూడెం, పోచారం గ్రామఆలలో ఈపరిస్థితి నెలకొంది. రైతులు వైరస్‌ను వెంటనే గుర్తిస్తు ఎన్నోమందులు పిచుకారీ చేస్తున్నప్పటికీ తెగులు అదుపులోకి రావడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వేల రూపాయలు నష్టపోతున్నామని తెలిపారు. గత ఏడాది మిగిల్చిన అప్పులు ఎలా తీర్చాలోనని తలలు పట్టుకుంటున్నారు. ఈఏడాది కూడ రోడ్డున పడాల్సి వస్తుందోనని ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు.



వైరస్ తెగులు సోకడంతో పీకివేసిన మొక్కలను చూపిస్తున్న రైతు బాలాజీ

మందులు పిచుకారీ చేసి నష్టపోవద్దు

అరుణకుమారి, ఏవో

మిరపతోటలకు ఆశిస్తున్న వైరస్ తెగులు మందుల పిచుకారీతో అదుపులోకి రాదు. వైరస్ సోకిన పంట తిరిగి కోలుకోదని దానిని తొలగించి వేరేపంట సాగుచేసుకొవాలి.

పాలేరు జలవిద్యుత్‌కేంద్రంలో ఉత్పత్తి ప్రారంభం

కూసుమంచి, డిసెంబరు 31: పాలేరు జలవిద్యుత్‌కేంద్రంలో అధికారులు ఆదివారం విద్యుత్ ఉత్పత్తి ప్రారంభించారు. పాలేరు జలాశయం నుంచి ఎడమకాల్వకు 2200 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నారు. దీంతో ప్రాజెక్టులో రెండు యూనిట్లు ఉండగా ఒక యూనిట్ ద్వారా ఒక మెగావాట్ విద్యుత్ ఉత్పత్తి జరుగుతోంది. కాల్వకు మరో వెయ్యి క్యూసెక్కుల నీరు విడదల పెంచితే మరో యూనిట్ నుంచి కూడ విద్యుత్ ఉత్పత్తి ప్రారంభిస్తామని అధికారులు తెలిపారు.

శాంతిభద్రతలకు విఘాతం కల్గించొద్దు

తిరుమలాయపాలెం, డిసెంబరు 31: శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్‌ఐ పంజాల సర్వయ్య తెలిపారు. ఆదివారం పోలీస్‌స్టేషన్‌లో విలేకరుల తో ఆయన మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల సందర్భంగా డీజేలు, మైకులు నిర్వహించి రహదారులపై ప్రజలకు ఆటంకం కలిగించొద్దన్నారు.

'స్వచ్ఛభారత్‌లో భాగస్వాములు కావాలి'

తిరుమలాయపాలెం, డిసెంబరు 31: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని జిల్లా జైలు అధికారి శ్రీధర్ కోరారు. ఆదవారం మండలంలోని కొక్కిరేణిలో సిటిజన్‌ఫోరం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటేనే అక్కడి ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారన్నారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించకోవాలన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ బెల్లం శ్రీను, స్థానికులు ఉపేందర్, నాగేశ్వరరావు, శ్రీను, చలం పాల్గొన్నారు.

భూవివాదంతో నిలిచిపోయిన కబరస్తాన్ ప్రహరీ

కూసుమంచి, డిసెంబరు 31: మండలంలోని గట్టుసింగారం గ్రామంలో భూవివాదం కారణంగా కబరస్తాన్ ప్రహరీ నిర్మాణం నిలిచిపోయింది. ఇటీవల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రూ.ఐదు లక్షలు మంజూరీ చేశారు. అయితే ఏడాదిక్రితం ముస్లింల అభ్యర్థన మేరకు రెవెన్యు అధికారులు వివాదాస్పద భూమిని సర్వే నిర్వహించారు. మూడు ఎకరాల మూడు కుంటల భూమి ఉన్నట్లు తేలినట్లు ముస్లింలు తెలిపారు. కానీ హద్దులు ఏర్పాటు చేయకపోవడంతో సమస్య మళ్లీ మొదటికి వచ్చిందని తెలిపారు. రెవెన్యు అధికారులు తిరిగి విచారణ చేసి వెంటనే భూమికి హద్దులు ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

శ్రీసిటీని అన్నరంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం

- క్రెడాయ్ అవార్డు అందుకోవడం గర్వకారణం
- చైర్మన్ గరికపాటి వెంకటరావు



మాట్లాడుతున్న శ్రీసిటీ చైర్మన్ వెంకటరావు

ఖమ్మంరూరల్ డిసెంబర్ 31: ఖమ్మంరూరల్ మండలం ఆరెంపుల పరిధిలోని శ్రీసిటీ వెంచర్‌ను అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని శ్రీసిటీ చైర్మన్ గరికపాటి వెంకటరావు, వైస్‌చైర్మన్ విజయ్‌కుమార్ తెలిపారు. శ్రీసిటీలో ఆదివారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలోవారు మాట్లాడుతూ క్రెడాయ్‌సంస్థ శ్రీసిటీని సందర్శించిందన్నారు. డీటీసీపీ లేఅవుట్‌తో శ్రీసిటీ ప్రభుత్వం నుంచి అన్ని అనుమతులు తీసుకుందన్నారు. నిబంధనలకు అనుగుణంగా ఇళ్లు నిర్మిస్తుండడంతో క్రెడాయ్‌సంస్థ శ్రీసిటీకి ఉత్తమ అవార్డు ప్రదానం చేసిందన్నారు. అవార్డును డిప్యూటీ సీఎం కడియంశ్రీహరి, ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ చేతులమీదుగా అందుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఈసమావేశంలో రమేష్‌బాబు, విజయ్‌రెడ్డి, పాల్గొన్నారు.

సామాజిక సేవా కార్యక్రమాల్లో వాసవీ క్లబ్ ముందంజ

- ఏడు గురికి వడ్డీ లేని రుణాల పంపిణీ
- జిల్లా గవర్నర్ గెల్లా జగన్మోహన్‌రావు

నేలకొండపల్లి, డిసెంబర్ 31: సామాజిక సేవా కార్యక్రమాల్లో వాసవీక్లబ్ ముందంజలో ఉందని వాసవీక్లబ్ జిల్లా గవర్నర్ గెల్లా జగన్మోహన్‌రావు తెలిపారు. ఆదివారం నేలకొండపల్లి సత్యసాయి మందిరంలో జరిగిన వాసవీక్లబ్ సర్వసభ్య సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అయ్యప్ప శ్రీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో జగన్మోహన్‌రావు మాట్లాడుతూ వాసవీక్లబ్ ద్వారా నిరుపేద వైశ్యులకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్నట్లు చెప్పారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో ఏడుగురు వైశ్యులకు ఒక్కొక్కరికి రూ.20 వేల చొప్పున రుణాలను జగన్మోహన్‌రావు అందచేశారు. కార్యక్రమంలో కొత్తా జనార్ధన్‌రావు, గెల్లా వెంకటరమణగుప్తా, దేవరశెట్టి లక్ష్మణరావు, చంద్రశేఖర్, షరాబు శ్రీనివాసరావు, కొత్తా రమేష్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో అస్తవ్యస్త పాలన

- సీపీఐ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు



మాట్లాడుతున్న బాగం

ఖమ్మంరూరల్, డిసెంబరు 31: రాష్ట్రంలో అస్థవ్యస్త పాలన సాగుతుందని సీపీఐ జిల్లా కార్యదర్శి బాగం హేమంతరావు అన్నారు. ఆదివారం మండలంలోని వరంగల్‌క్రాస్‌రోడ్డులో సీపీఐ సమావేవం జరిగింది. ఈసందర్భంగా ఆయన మట్లాడుతూ ఎస్టీల్లో ఏర్పడిన సమస్యకు సత్వరం పరిష్కారం చూపాలని ఆయన డిమాండ్ చేశారు. గిరిజన తెగల తగువుతో ఏజెన్సీలో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడుతుందని అన్నారు. రాష్ట్రంలో కేసీఆర్ సర్కార్ కాంట్రాక్టర్ల సేవలో తరిస్తుందని అన్నారు. ఈప్రభుత్వం ప్రజాప్రతినిధులకంటే కాంట్రాక్టర్లకే ఎక్కువ విలువ ఇస్తుందని ఆరోపించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఆంధ్రా, కాంట్రాక్టర్లంటు విమర్శించిన కేసీఆర్ నేడు వారికే పనులు ఇస్తూ సన్మానాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ పథకాలు ప్రజలకు అందించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. సీపీఐ జిల్లా మహాసభలు ఫిబ్రవరి 17, 18, 19తేదీలలో ఖమ్మంరూరల్ మండలం ఏదులాపురంలో జరుగుతాయన్నారు. ఈమహాసభల్లో భవిష్యత్ కార్యచరణను రూపొందించి ఉద్యమాలు చేపట్టడతామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గసభ్యుడు మహ్మద్‌మౌలానా, పాలేరు కార్యదర్శి దండి సురేష్, ఎంపీపీ లలిత, చెరుకుపల్లి భాస్కర్, శేషగిరి, వెంకటరెడ్డి, సురేందర్, నిరంజన్‌రెడ్డి, పగిళ్ల వీరభద్రం పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం

నేలకొండపల్లి, డిసెంబర్ 31: త్రిపుల్ తలాక్‌ను నిషేధిస్తూ పార్లమెంటులో చట్టం చేయటాన్ని హర్షిస్తూ ఆదివారం నేలకొండపల్లిలో ముస్లిం మహిళలు, మైనారిటీ మోర్చా ఆధ్వర్యంలో ప్రధాని మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. త్రిపుల్ తలాక్ కారణం లేకుండా చెపితే మూడుసంవత్సరాలు జైలు శిక్ష విధించాలంటూ చట్టం చేయటం ముస్లిం మహిళలకు రక్షణ కల్పించటమేనని మైనారిటీ మోర్చా అధ్యక్షులు షేక్.షర్ఫుద్దీన్ అన్నారు. మోదీ నాయకత్తంలోని బీజేపీ ప్రభుత్వం ముస్లిం మైనారిటీల హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉందన్నారు. ముస్లింలు బీజేపీకి అండగా నిలుస్తారని షర్ఫుద్దీన్ అన్నారు. కార్యక్రమంలో షమీమ్, హమాత్, మున్నీ, పర్వీన్, సుల్తానా, ఎండి.మైబుబల్లి, షేక్.రఫీ, అబ్దుల్ బారీ పాల్గొన్నారు.



(Dwaraka) https://t.me/telugudailynews